ఏలూరు ఉష్ణోగ్రతలు

గరిష్ఠం : 32.0

కనిష్ఠం : 25.0

పారిశ్రామిక అడుగులు





పట్టాయగూడెం పారిశ్రామిక వాడకు భూమిని చదును చేస్తున్న యంత్రాలు

జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో పార్కుల ఏర్పాటు

- పట్టాయగూడెంలో పనులజోరు
- మిగిలిన చోట్ల స్థలాలకు అన్వేషణ.. త్వరలో భూసేకరణ పూర్తి
- ఏపీ మౌలిక సదుపాయాల కల్పన సంస్థ అడుగులు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి):

వ్యవసాయ, ఆక్వా రంగంలో దూసుకెళ్తున్న ఏలూరు జిల్లాలో ఇక పారిశ్రామిక వెలుగులు సంతరించుకోనున్నాయి. ప్రతీ నియోజకవర్గంలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఏలూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఈ తరహా పార్కులను సిద్ధం చేసే దిశగా ఏపీ మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ (ఏపీఐసీసీ) రంగం సిద్ధం చేస్తోంది. మొదటి దశలో చింతలపూడి మండలం పట్టాయగూడెంలో చేపట్టిన పారిశ్రామిక పార్కులో మౌలిక వసతుల కల్పన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఎకరం, అర ఎకరం ప్లాట్లను సిద్ధం చేసి, అక్కడ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమల స్థాపించడానికి చర్యలకు ఉపక్రమిస్తున్నారు. తద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు స్థానికంగా మెరుగుపడతాయి. ఏపీఐసీసీకి చెందిన విజయవాడ జోనల్ ఇన్‌ఛార్జి బాబ్జీ మాట్లాడుతూ త్వరలో మిలిగిన ఆరు నియోజకవర్గాల్లోనూ భూసేకరణ కొలిక్కి వస్తాయని ఆశిస్తున్నామని, ఎమ్మెల్యేలు, కలెక్టర్ వెట్రిసెల్వి చొరవతో పారిశ్రామిక పార్కులను జిల్లా అంతటా నెలకొల్పడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

నియోజకవర్గాల వారీగా..

- చింతలపూడి నియోజకవర్గంలోని పట్టాయగూడెంలో 69.5 ఎకరాలను సిద్ధం చేశారు. ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ చొరవతో ఇక్కడ పార్కు పనులకు కొద్ది నెలలు క్రితమే శంకుస్థాపన చేశారు. ప్రధానంగా తొలి దశ కింద రూ.10 కోట్లతో పారిశ్రామికవేత్తలు పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా 20 ఎకరాల్లో డ్రెయిన్లు, రోడ్లు, మంచినీటి వసతులు కల్పించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అన్ని సక్రమంగా జరిగితే మరో ఆరు నెలల్లో ఇక్కడ పరిశ్రమ స్థాపనకు అవకాశం ఉంది.
- ఏలూరు నియోజకవర్గంలోను ఇటీవల పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు అధికారులు కసరత్తులు ప్రారంభించారు. నగరంలో అల్లూరి సీతారామరాజు స్టేడియం సమీపంలో కొంత కాలం క్రితం హెల్త్‌హబ్‌కు కేటాయించిన ఏపీఐసీసీకి చెందిన 2.25 ఎకరాలను త్వరలో అభివృద్ధి చేయనున్నారు.
- నూజివీడు నియోజకవర్గం నర్శిపేటలో అటవీ శాఖ చెందిన 23 ఎకరాల స్థలంలో వైసీపీ ప్రభుత్వంలో అక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ స్థాపించడానికి నిర్ణయించారు. ఈ స్థలంలోనే కొత్తగా పారిశ్రామికపార్కు ఏర్పాటుకు ఏపీఐసీసీ సిద్ధపడింది. ప్రాసెసింగ్ సొసైటీకి చెందిన 23 ఎకరాలను చేయడానికి అటవీ శాఖ క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంది. ఇది నూజివీడు పట్టణానికి 9-10 కిలోమీటర్ల దూరంలో ఉందని, ఇది పట్టణానికి దూరంగా ఉంటుందని మంత్రి కొలుసు పార్థసారథి వ్యక్తం చేశారు. దీనికి ప్రత్యామ్నాయంగా తాను 50 ఎకరాలను పారిశ్రామిక పార్కుకు స్థలాలను సిద్ధం చేయించగలినని మంత్రి ఇటీవల జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో కొలుసు అంగీకారం తెలిపారు.
- సీనియర్ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న దెందులూరు నియోజకవర్గంలో రెండు ప్రాంతాల్లో స్థలాల అన్వేషణ జరుగుతోంది. ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీకి (ఖోఖో ప్రాసెసింగ్ యూనిట్) చెందిన ఐదు ఎకరాల స్థలం అవసరం కాగా, జానంపేటలో ఏర్పాటుకు స్థలం పరిశీలన జరిగింది. అక్కడ వద్దని ఎమ్మెల్యే చింతమనేని సూచించారు. కలెక్టర్ వెట్రిసెల్వి మాత్రం జగన్నాథపురంలోని 75 ఎకరాల స్థలం భూముల సమీకరణకు చర్యలు చేపడుతున్నారు. రైతులకు చెందిన డీకేటీ పట్టా భూములను కనీసం 20 నుంచి 30 ఎకరాలను తీసుకుని పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు యోచిస్తున్నారు.
- ఉంగుటూరు నియోజకవర్గానికి సంబంధించి భీమడోలు జాతీయ రహదారికి సమీంలోనే 25 ఎకరాల స్థలాన్ని సేకరించేందుకు అధికారులు సన్నాహాలు మొదలెట్టారు. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు.
- కైకలూరు నియోజకవర్గంలోను 65 ఎకరాల ప్రభుత్వ భూమిని సిద్ధం చేయడానికి ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ నిర్ణయించారు. చిన్న, చిన్న కమతాలను కలిపి పారిశ్రామిక పార్కును సిద్ధం చేయడానికి కసరత్తులు జరుగుతున్నాయి.
- పోలవరం నియోజకవర్గంలో టి.నర్సాపురంలో 75 ఎకరాల స్థలాలను రైతుల నుంచి డీకేటీ, డి-పట్టాల కింద సేకరించడానికి రెవెన్యూ అధికారులు కసరత్తు చేస్తున్నారు. వారు సేకరించి ఏపీఐఐసీకి ఇస్తే పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నారు.



నిషేధిత భూములు

భూ..ఘోష!

నూజివీడులో 500 ఎకరాలు క్రయ విక్రయాలపై నిషేధం

- 22(ఏ) జాబితాలోకి ప్రైవేటు భూములు
- తమవి కావని జడ్పీ చెప్పినా.. ఆ భూములు మీవేనంటూ రికార్డులు
- సెటిల్మెంట్ కోర్టులు తేల్చినా.. ఒప్పుకోని అధికారులు
- కాగితాలపైనే క్రయ విక్రయాలు.. ప్రభుత్వానికి ఏటా కోట్లలో నష్టం

నూజివీడు పట్టణంలో సుమారు 500 ఎకరాల్లోని ప్రైవేటు భూములు కొందరు అధికారుల తప్పిదాలకు ప్రభుత్వ భూములయ్యాయి. క్రయవిక్రయాలు జరగకుండా రికార్డులను 22 ఏ నిషేధిత భూముల జాబితాల్లోకి మార్చేశారు. ఫలితంగా ఆయా భూములకు చెందిన ప్రజలు పదేళ్లుగా రెవెన్యూ అధికారుల చుట్టూ న్యాయం కోసం తిరుగుతూనే వున్నారు.

(నూజివీడు టౌన్)

నూజివీడు పోతిరెడ్డిపల్లి క్రాస్‌రోడ్ సమీపంలో అప్పటి జమిందారు ఎంఆర్ అప్పారావుకు 15 ఎకరాల భూమి ఉంది. దానిని వందేళ్ల క్రితం బ్రిటిష్ కాలంలోనే నూజివీడు ఎస్ఆర్ఆర్ బాలురోన్నత పాఠశాల ఏర్పాటు కోసం తన భూమిని నివేశన స్థలాలుగా మారుస్తూ పలువురికి విక్రయించారు. నాటి నుంచి చేతులు మారుతూ వస్తున్న ఈ భూములను 2012-16 మధ్యకాలంలో నాటి రెవెన్యూ అధికారులు జిల్లా పరిషత్ భూములుగా పేర్కొంటూ నిషేధిత భూముల జాబితాలో పెట్టారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఉన్నప్పుడు ఈ భూములకు తమకు ఎలాంటి సంబంధం లేదని జడ్పీ అధికారులు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చినప్పటికీ నేటికీ నిషేధిత జాబితాలోనే ఉన్నాయి.



నిషేధిత భూములు

సెటిల్మెంట్ కోర్టు తీర్పు కాదని..

నూజివీడులో 1089 ఎకరాల భూమిని స్వాతంత్ర్యానికి పూర్వం నాటి జమిందారీలు సమిష్టి వ్యవసాయ క్షేత్రాలుగా కొందరికి విక్రయించారు. తదనంతరం దేశానికి స్వాతంత్ర్యం రావడంతో.. అభ్యంతరాలు వున్న భూములకు సెటిల్మెంట్ కోర్టులో రైతులు వాదనలు వినిపించి తమకు అనుకూలంగా తీర్పు తెచ్చుకున్నారు. నాటి నుంచి 2016 వరకు ఈ భూములకు క్రయ విక్రయాలు జరిగాయి. 2016లో రెవెన్యూ అధికారులు సదరు భూములను ప్రభుత్వ బంజరు భూములుగా పేర్కొంటూ 22ఏలో పెట్టడంతో అవి నిషేధిత భూములుగా మారాయి.

వక్ఫ్ భూమి అంటూ..

పట్టణం నడిబొడ్డున ముస్లిం సమాధుల ప్రాంత భూమి రికార్డులపరంగా రెండున్నర ఎకరాలు ఉంది. అయితే క్షేత్రస్థాయిలో అంత భూమి లేదని పేర్కొంటూ వక్ఫ్‌బోర్డు అభ్యంతరం తెలిపింది. దీంతో సదరు సర్వే నెంబర్‌లో వున్న దాదాపు వంద ఎకరాలకు పైగా భూమి నిషేధిత భూముల జాబితాలోకి వెళ్లడంతో సదరు భూముల్లో పెద్ద పెద్ద భవనాలు నిర్మించుకున్న పట్టణవాసుల ఆస్తులు మొత్తం నిషేధిత భూముల జాబితాలోకి చేరిపోయాయి. వాస్తవంగా ముస్లిం సమాధుల ప్రాంతం పరిసర ప్రాంతాల్లో కొంత ప్రాంతాన్ని సబ్ డివిజన్ చేసి మిగిలిన భాగాన్ని నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించాలని పట్టణవాసులు కోరినా రెవెన్యూ (మిగతా 8వ పేజీలో)



వాతావరణ మార్పులతో రొయ్య విలవిల

కలిదిండి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆకస్మిక వాతావరణ మార్పులు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొంతసేపు ఎండ తీవ్రతతో ఉక్క పోత పోస్తుంటే.. మరి కొంత సేపు కారు మబ్బులు కమ్ముకుని ఓ మోస్తరు వర్షం కురుస్తోంది. ఫలితంగా ఉష్ణోగ్రతల్లో వ్యత్యాసాలు ఏర్పడడంతో చెరువులో ఆక్సిజన్ లోపించి చేపలు, రొయ్యలు చనిపోయే ప్రమాదం ఉందని రైతులకు కంటి మీద కునుకు ఉండటం లేదు. ఎకరానికి రూ.2 లక్షల వరకు పెట్టుబడులు పెట్టారు. రేయింబవళ్లు నిరంతరాయంగా చెరువుల్లో ఏరియేటర్లు తిప్పుతున్నారు. అయినప్పటికి చేపలు, రొయ్యల పంట చేతికి వస్తుందో లేదోనని ఆందోళన చెందుతున్నారు. చెరువుల్లో ఆక్సిజన్ కొరత నివారణకు ఉదయాన్నే చేపల చెరువుల్లో బోట్లు తిప్పాలని, రొయ్యల చెరువుల్లో నిరంతరాయంగా ఏరియేటర్లు తిప్పాలని విద్యుత్ కోత విధిస్తే ప్రత్యామ్నాయంగా అద్దె జనరేటర్లను ఏర్పాటు చేసుకోవడంతోపాటు ఆక్సిజన్ టాబ్లెట్స్‌ను నిల్వ ఉంచుకోవాలని, మేతలను తక్కువగా వేయాలని మండల మత్స్యశాఖ అధికారి రవికుమార్ సూచించారు.



చెరువుల మరమ్మతులకు రూ.160 కోట్లతో ప్రతిపాదనలు



ఏలూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 175 మైనర్ ఇరిగేషన్ చెరువులను ట్రిపుల్ ఆర్ పథకం కింద రూ.160.25 కోట్లతో మరమ్మతులు, పునరుద్ధరణ, పునర్నిర్మాణాలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన జిల్లాస్థాయి సమావేశంలో కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1513 మైనర్ ఇరిగేషన్ చెరువులుండగా, తొలి దశలో 175 చెరువులకు మరమ్మతులు చేపడుతున్నట్టు తెలిపారు. వంద సాగు, తాగు నీటి చెరువుల ఫిల్లింగ్‌కు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామన్నారు. జలవనరుల శాఖ ఎస్ఈ సీహెచ్ దేవప్రకాశ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ త్రినాథరావు, డ్వామా పీడీ సుబ్బారావు, భూగర్భ జలశాఖ డీడీ కోదండరావు పాల్గొన్నారు.

సంతకం ఫోర్జరీ.. రూ.6 లక్షలు స్వాహా

ఏలూరు టూ టౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి):ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.ముక్కంటి సంతకాన్ని జూనియర్ అసిస్టెంట్ పవన్‌కుమార్ ఫోర్జరీ చేసి బ్యాంకు నుంచి రూ.6 లక్షల నగదును విత్ డ్రా చేశాడు. ఈ క్రమంలో విషయం వెలుగుచూడడంతో జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఆయనను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలు జారీ చేశారు. పవన్ 2019 నుంచి ఇదే విధంగా ఎస్సీ కార్పొరేషన్ నిధులను పెద్ద మొత్తంలో దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరుగుతోంది.

కార్మికుల వేతనాల పెంపు

ఎన్ఎంఆర్ కార్మికులకు మూడు కేటగిరీల కింద 2025-26 సంవత్సరానికి వేతనాలు పెంపుదల చేస్తున్నట్టు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. కార్మిక శాఖ ఉప కమిషనర్ పెరిగిన వేతనాలను వివరించారు. రోజుకు స్కిల్డ్ కార్మికులకు రూ.710-730, సెమీ స్కిల్డ్ కార్మికులకు రూ.640-665, అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.598 నుంచి 615 వరకు వేతనాలు పెంచారు.

ఉల్లి.. కంట కన్నీరు..!

- కుళ్లిన కర్నూలు ఉల్లి..
- రెండున్నర లారీల సరుకు పారబోత.. రైతుల లబోదిబో
- ఆర్డీవో, తహసీల్దార్ పరిశీలన



పారబోసిన ఉల్లిని ఏరుకుంటున్న జనం

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి):మార్క్‌ఫెడ్ ద్వారా కర్నూలులో కొనుగోలు చేసి తాడేపల్లిగూడెం తీసుకొచ్చిన 4 లారీల ఉల్లిలో రెండున్నర లారీల ఉల్లి కుళ్లిపోయింది. దీంతో తాడేపల్లిగూడెం ఆర్డీవో, తహసీల్దార్, ఆర్‌జేడీఎం ఆధ్వర్యంలో బుధవారం ఉల్లిని పరిశీలించారు. కర్నూలు రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటా ఉల్లి రూ.1200లకు కొనుగోలు చేసింది. వీటిని రాష్ట్రంలోని ఉల్లి మార్కెట్లకు తరలించింది. తాడేపల్లిగూడెం మార్కెట్‌కు మంగళవారం నాలుగు లారీ ల్లో 118 టన్నుల కర్నూలు వచ్చింది. దీన్ని ఒక ప్రైవేట్ గోడౌన్ వద్ద ఉంచారు. దీనిలో ఒకటిన్నర లారీల ఉల్లి మాత్రం ఒక మోస్తరుగా ఉండటంతో కిలో రూ.3 నుంచి 4 మధ్య విక్రయాలు జరిగాయి. మిగిలిన ఉల్లి లారీల్లోనే దించకుండా వదిలేశారు. ఈ ఉల్లి పూర్తిగా కుళ్లి కంపు కొట్టింది. దించకుండా లారీల్లో ఉన్న రెండున్నర లారీల ఉల్లిని బుధవారం తాడేపల్లిగూడెం ఆర్‌జేడీ ఎం.శ్రీనివాస్, ఆర్డీవో ఖతీబ్ కౌసర్‌భానో, తహసీల్దార్ సునీల్‌కుమార్, తాడేపల్లిగూడెం ఏఎంసీ కార్యదర్శి గౌస్ భాషా పరిశీలించారు. ఇది పూర్తిగా పాడైనట్టు గుర్తించి బయటకు తరలించారు. 73 టన్నుల ఉల్లి మట్టిపాలైంది. దీని విలువ సుమారు రూ.8,76,000. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన కర్నూలు ఉల్లి తాడేపల్లిగూడెం మార్కెట్‌కు బుధవారం మూడు లారీల్లో వచ్చింది. మధ్యాహ్నానికి రెండు లారీల్లో వచ్చాయి. వీటిని దిగుమతి చేశారు. సాయంత్రం మరో లారీ వచ్చింది. దీన్ని ఇంకా దిగుమతి చేయలేదు. ఈ ఉల్లి పాడైనట్లు గుర్తించారు. దీనిపై అధికారులు గురువారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కర్నూలు రైతులు ఏడు లారీల్లో ఉల్లి తీసుకుని రాగా వీటిని స్థానికంగా ఉండే వ్యాపారులకు విక్రయించారు. వీటి ధర క్వింటా రూ.700 నుంచి 1150 మధ్య పలికింది.

పంచాయితీ.. మొదలైంది..!



- పల్లెల్లో సర్పంచ్ ఎన్నికలపై చర్చ

పెంటపాడు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఎన్నికల పంచాయితీ మొదలైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందన్న ప్రచారంతో ఆశావహులు ఇప్పటి నుంచే తమ బలాబలాలను నిరూపించుకునేందుకు సిద్ధపడుతున్నారు. ఇందులో భాగంగా పెంటపాడు పంచాయతీ ఎన్నిక రసవత్తరంగా మారనుంది. ఇప్పటికే గ్రామంలో రెండు పర్యాయాలుగా సర్పంచ్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వు అయ్యింది. ఈసారి ఎన్నికల్లో ఓసీ జనరల్ ఖరారవుతుందని అంతా భావిస్తున్నారు. ఒకవేళ ఇదే ఖరారైతే ఎవరైనా పోటీ చేసే అవకాశం ఉంటుంది. దీంతో ఆశావహుల సంఖ్య పెరుగుతుంది. ఎక్కువ శాతం కూటమి నుంచే అభ్యర్థులు బరిలో దిగనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల బడ్జెట్ ఈసారి రూ.కోటి నుంచి రూ.కోటిన్నర వరకు ఉంటుందని చర్చ జరుగుతోంది. 2025 గణాంకాల ప్రకారం పెంటపాడులో 10,074 ఓటర్లకు గాను పురుషులు 4,838 మంది, మహిళలు 5,236 మంది ఉన్నారు. ఎన్నికలలో మహిళలే కీలకం కావడంతో ఆశావహులు ఇప్పటినుంచే పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.

ఉరిమే ఉత్సాహం.. సభలో ఉల్లాసం.. స్త్రీ శక్తి..!







సూపర్ హిట్

చంద్రన్న ప్రభుత్వానికి జై కొట్టిన జనం



కింద చోటు లేదు.. అందుకే ఇంతెత్తుకు..!

అనంతపురం వేదికపై నవ్యాంధ్రప్రదేశ్ పండుగ చేసుకుంది. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని లక్షలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వానికి జై కొట్టారు. మండే ఎండను లెక్కచేయకుండా చిందులు వేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ సహా అందరి ప్రసంగాలను శ్రద్ధగా వింటూ.. హర్షధ్వానాలతో మద్దతు పలికారు. వేలాది వాహనాలు, తండోప తండాలుగా జనం వచ్చినా.. సభకు ఎలాంటి అంతరాయం కలగకుండా సహకరించారు.



మూడు జెండాలు.. మురిపించిన నేతలు





పవనిజం..





యువతరం ఉత్సాహం..

నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఏం జరుగుతోంది?

- ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులు.. ఇప్పటి వరకు 11 మంది బలవన్మరణం

మెయింటినెన్స్ మోసం!

- మెడికోల నుంచి అదనపు వసూళ్లు
- కొత్త బస్సులకు మరమ్మతులట!
- ఫీజులన్నీ కడితేనే హాల్‌టిక్కెట్లు

-7లో



ఏలూరు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థుల పాట్లు

అన్‌సీడెడ్ చేతిలో..

● సింధు పరాజయం

● ప్రణయ్, సేన్ ముందంజ

● హాంకాంగ్ ఓపెన్



హాంకాంగ్: రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధుకు హాంకాంగ్ ఓపెన్‌లో చుక్కెదురైంది. ఈ భారత స్టార్ అనూహ్యంగా ఆదిలోనే అన్‌సీడెడ్ చేతిలో పరాజయం పాలై నిరాశపరచింది. డెన్మార్క్‌కు చెందిన క్రిస్టోఫ‌ర్సెన్ 15-21, 21-16, 21-19తో సింధుకు షాకిచ్చి ప్రీక్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ 22-20, 16-21, 21-15తో తైపీ ఆటగాడు వాంగ్ జు వీపై, ప్రణయ్ 21-17, 21-14తో చైనా షట్లర్ లూ గువాంగ జూపై, ఆయుష్ శెట్టి 15-21, 21-19, 21-13తో సూ లి యాంగ్ (తైపీ)పై, కిరణ్ జార్జ్ 21-16, 21-11తో జియా హెంగ్ జాసన్ తె (సింగపూర్)పై గెలిచి ప్రీక్వార్టర్స్‌లో అడుగుపెట్టారు. మహిళల డబుల్స్‌లో రీతుపర్ణ పండా/శ్వేతపర్ణ పండా జోడీ 21-17, 21-9తో స్థానిక జంట వానెస్సా పాంగ్/సమ్ యూ వాంగ్‌పై గెలిచి ప్రీక్వార్టర్స్‌లో ప్రవేశించింది. సింగిల్స్‌లో రక్షిత రామరాజు, అనుపమ ఉపాధ్యాయ, మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా/ధ్రువ్ కపిల, రుత్వికా శివాని/రోహన్ కపూర్ ద్వయం జోడీలు ప్రత్యర్థుల చేతిలో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించారు.

బిష్ణోయ్‌కు 6, అర్ష్‌దీప్‌నకు 10

దుబాయ్: టీమిండియా బౌలర్లు రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్ ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో చెరోస్థానం మెరుగుపర్చుకుని ముందంజ వేశారు. వీరు వరుసగా 6, 10వ ర్యాంకుల్లో నిలిచారు. వరుణ్ చక్రవర్తి 4వ ర్యాంక్‌ను నిలబెట్టుకొని భారత్ తరపున టాప్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. బ్యాటర్ల జాబితాలో అభిషేక్ శర్మ నెంబర్‌వన్ ర్యాంక్‌ను పదిలం చేసుకున్నాడు.

అమ్మాయిలు..అదే జోరు



సూపర్-4లో కొరియాపై భారత్ గెలుపు

ఆసియా కప్ హాకీ

హాంగ్జౌ (చైనా): మహిళల ఆసియా కప్ టోర్నమెంట్‌లో భారత హాకీ జట్టు జోరు కొనసాగుతోంది. టోర్నీలో ఒక్క ఓటమి కూడా కూడా లేకుండా గ్రూప్ దశను టాపర్‌గా ముగించిన మన అమ్మాయిల బృందం.. సూపర్-4లోనూ అంతేదీటుగా విజృంభిస్తోంది. బుధవారం జరిగిన సూపర్-4 తొలి పోరులో భారత్ 4-2తో కొరియాను చిత్తు చేసింది. భారత జట్టులో వైష్ణవి (2వ), సంగీతా కుమారి (33వ), లాల్‌రెమ్సియామి (40వ), రుతుజ (59వ) తలో గోల్ సాధించారు. కొరియా తరపున యుజిన్ కిమ్ (33వ, 53వ) రెండు గోల్స్ చేసింది. భారత్ తమ రెండో మ్యాచ్‌ను గురువారం చైనాతో ఆడనుంది. నాలుగు జట్లు తలపడే సూపర్-4లో తొలి రెండుస్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్ చేరతాయి.

27 బంతుల్లోనే..

భారత్ సునాయాస విజయం

యూఏఈ 57 ఆలౌట్

కుల్దీప్‌కు 4, దూబేకి 3 వికెట్లు



దుబాయ్: డిఫెండింగ్ చాంప్‌గా బరిలోకి దిగిన టీమిండియా.. ఆసియా కప్‌లో ఘనంగా బోణీ చేసింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ కుల్దీప్ యాదవ్ (4/7), శివం దూబే (3/4) తిప్పేయడంతో.. గ్రూప్-ఎలో బుధవారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో యూఏఈని చిత్తు చేసింది. 79 బంతుల్లోనే ప్రత్యర్థిని ఆలౌట్ చేసిన టీమిండియా.. కేవలం 27 బంతుల్లోనే లక్ష్యాన్ని ఊదేసింది. దీంతో మొత్తం 106 బంతుల్లోనే మ్యాచ్ ముగిసింది. తొలుత బ్యాటింగ్ చేసిన యూఏఈ 13.1 ఓవర్లలో 57 పరుగులకే కుప్పకూలింది. అలీషాన్ షరాఫు (22), మహ్మద్ వసీం (19) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. శివం దూబే మూడు వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో భారత్ 4.3 ఓవర్లలో 60/1 స్కోరు చేసి గెలిచింది. అభిషేక్ శర్మ (30), శుభ్‌మన్ గిల్ (20 నాటౌట్) రాణించారు. జునైద్ ఒక వికెట్ దక్కించుకొన్నాడు.

అలవోకగా..: స్వల్ప లక్ష్య ఛేదనలో ఓపెనర్లు అభిషేక్, గిల్ ప్రత్యర్థి బౌలింగ్‌ను ఉతికి ఆరేశారు. తొలి బంతినే సిక్స్‌కు తరలించిన శర్మ.. రెండో బంతికి బౌండ్రీ సాధించాడు. రెండో ఓవర్‌లో రోహిద్ బౌలింగ్‌లో గిల్ 4,6తో 15 పరుగులు రాబట్టడంతో స్కోరు బోర్డు దూసుకెళ్లింది. మరో రెండు సిక్స్‌లు, ఫోర్ కొట్టిన అభిషేక్‌ను జునైద్ క్యాచవుట్ చేయడంతో.. తొలి వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. విజయానికి 10 పరుగులు కావల్సి ఉండగా.. వన్‌డౌన్‌లో వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ (7 నాటౌట్) ఎదుర్కొన్న తొలి బంతినే సిక్స్‌గా మలిచాడు. మరోవైపు బౌండ్రీతో మ్యాచ్‌ను ఫినిష్ చేసిన గిల్.. మరో 93 బంతులు మిగిలుండగానే జట్టుకు ఘన విజయం అందించాడు.

పెవిలియన్‌కు క్యూ..: పవర్‌ప్లేలో ఫర్వాలేదనిపించినా.. కుల్దీప్ స్పిన్ ఉచ్చులో చిక్కుకొన్న యూఏఈ బ్యాటింగ్ పేకమేడలా కూలింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన యూఏఈకి ఓపెనర్ అలీషాన్ మెరుగైన ఆరంభాన్నే ఇచ్చాడు. పాండ్యా వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో రెండు బౌండ్రీలు బాదాడు. బుమ్రా బౌలింగ్‌లో ఫోర్ కొట్టిన షరాఫు.. అక్షర్ వేసిన మూడో ఓవర్‌లో సిక్స్‌తో బ్యాట్ ఝుళిపించాడు. కానీ, ఆ తర్వాతి ఓవర్‌లో బుమ్రా యార్కర్‌కు అలీషాన్ పెవిలియన్ చేరాడు. దీంతో తొలి వికెట్‌కు 26 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. వన్‌డౌన్ బ్యాటర్ జొహైబ్ (2)ను వరుణ్ క్యాచవుట్ చేశాడు. కానీ, ఆరో ఓవర్‌లో బుమ్రా బౌలింగ్‌లో వసీం మూడు బౌండ్రీలతో 12 పరుగులు రాబట్టడంతో.. పవర్‌ప్లేను యూఏఈ 41/2తో ముగించింది. అయితే, మధ్య ఓవర్లలో కుల్దీప్ మాయాజాలంతో ఒక్కసారిగా కుదేలైంది. 8వ ఓవర్‌లో రాహుల్ చోప్రా (3), వసీంతోపాటు హర్షిత్ కౌశిక్ (2)ను కుల్దీప్ అవుట్ చేయడంతో.. యూఏఈ 50/5తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆసిఫ్ ఖాన్ (2), ధ్రువ్ (1), జునైద్ సిద్దిఖీ (0)ను దూబే పెవిలియన్ చేర్చాడు. హైదర్ అలీ (1)ను క్యాచవుట్ చేసిన కుల్దీప్.. యూఏఈ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

ఆసియా కప్‌లో నేడు

బంగ్లాదేశ్ x హాంకాంగ్

రాత్రి 8 నుంచి సోనీ నెట్‌వర్క్‌లో..

స్కోరుబోర్డు

యూఏఈ: అలిషన్ షరాఫు (బి) బుమ్రా 22, మహ్మద్ వసీమ్ (ఎల్బీ) కుల్దీప్ 19, జొహైబ్ (సి) కుల్దీప్ (బి) వరుణ్ 2, రాహుల్ చోప్రా (సి) గిల్ (బి) కుల్దీప్ 3, ఆసిఫ్ (సి) శాంసన్ (బి) దూబే 2, హర్షిత్ (బి) కుల్దీప్ 2, ధ్రువ్ పరాషర్ (ఎల్బీ) దూబే 1, సిమ్రన్‌జీత్ (ఎల్బీ) అక్షర్ 1, హైదర్ (సి) శాంసన్ (బి) కుల్దీప్ 1, సిద్దిఖీ (సి) సూర్య (బి) దూబే 0, మహ్మద్ రోహిద్ (నాటౌట్) 2, **ఎక్స్‌ట్రాలు: 2; మొత్తం: 13.1 ఓవర్లలో 57 ఆలౌట్; వికెట్ల పతనం:** 1-26, 2-29, 3-47, 4-48, 5-50, 6-51, 7-52, 8-54, 9-55, 10-57; **బౌలింగ్:** హార్దిక్ 1-0-10-0, బుమ్రా 3-0-19-1, అక్షర్ 3-0-13-1, వరుణ్ చక్రవర్తి 2-0-4-1, కుల్దీప్ 2.1-0-7-4, శివమ్ దూబే 2-0-4-3.

భారత్: అభిషేక్ (సి) హైదర్ (బి) సిద్దిఖీ 30, గిల్ (నాటౌట్) 20, సూర్యకుమార్ (నాటౌట్) 7, **ఎక్స్‌ట్రాలు: 3, మొత్తం: 4.3 ఓవర్లలో 60/1; వికెట్ పతనం:** 1-48; **బౌలింగ్:** హైదర్ 1-0-10-0, రోహిద్ 1-0-15-0, పరాషర్ 1-0-13-0, సిద్దిఖీ 1-0-16-1, సిమ్రన్‌జీత్ సింగ్ 0.3-0-6-0.

1

4.3 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించిన భారత్.. టీ20ల్లో తన వేగవంతమైన ఛేదనను నమోదు చేసింది. గతంలో స్కాట్లాండ్‌పై 6.3 ఓవర్లలోనే ఛేదించిన రికార్డును టీమిండియా ఈ మ్యాచ్‌లో తిరగరాసింది.

టైటాన్స్ హ్యాట్రిక్

ముంబాపై గెలుపు ● ప్రొ కబడ్డీ



విశాఖపట్నం స్పోర్ట్స్ (ఆంధ్రజ్యోతి): ప్రొ కబడ్డీ లీగ్ విశాఖపట్నం అంచెను తెలుగు టైటాన్స్ హ్యాట్రిక్ విజయంతో ముగించింది. బుధవారం ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 45-37 స్కోరుతో యు ముంబాను చిత్తుచేసింది. టైటాన్స్ రైడర్లు, డిఫెండర్లు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. తొలి భాగంలో టైటాన్స్‌ను ముంబా ఆటగాళ్లు నిలువరించలేకపోయారు. దీంతో ప్రథమార్ధం 27-11తో ముగిసింది. ద్వితీయార్ధంలో తెలుగు టైటాన్స్ ఆటగాళ్లు అదే జోరు కొనసాగించి మరోసారి యు ముంబాను ఆలౌట్ చేసి సురక్షితమైన ఆధిక్యాన్ని సాధించారు. టైటాన్స్ ధాటికి ఒత్తిడికి గురైన ముంబా వరుస లైనౌట్‌లతో పాయింట్లు సమర్పించుకుంది. చివరి నిమిషాలలో అనూహ్యంగా పుంజుకున్న ముంబా ఆటగాళ్లు టైటాన్స్‌ను ఆలౌట్ చేసినా ఫలితం లేకపోయింది. టైటాన్స్‌లో రైడర్ భరత్ 13 పాయింట్లు సాధించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించగా, యు ముంబాలో సందీప్‌కుమార్, అమి మహ్మద్ జఫర్ దనేష్ చెరో ఏడు పాయింట్లు రాబట్టారు. మరో మ్యాచ్‌లో పుణెరి పల్టన్ 43-32తో యూపీ యోధాస్‌ను ఓడించింది.

నిఖత్‌కు నిరాశ

క్వార్టర్స్‌లో ఓటమి

సెమీఫైనల్‌కు నూపుర్, జాస్మిన్

భారత్‌కు రెండు పతకాలు ఖరారు

ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్





లివర్‌పూల్ (ఇంగ్లండ్): తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్‌కు ప్రతిష్ఠాత్మక వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో మూడో టైటిల్ మిస్సయింది. డబుల్ డిఫెండింగ్ చాంపియన్ నిఖత్ పోరాటం ఈసారి క్వార్టర్‌ఫైనల్‌కే పరిమితమైంది. గతసారి (2023) 50 కిలోలు, అంతకుముందు (2022) 52 కిలోల విభాగాలలో ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన నిఖత్ ఈసారి 51 కిలోల బరిలో దిగింది. అయితే బుధవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో జరీన్ 0-5తో రెండుసార్లు ఒలింపిక్ రజత పతక విజేత బ్యూస్ నాజ్ కకిరోగ్లు (తుర్కియే) చేతిలో చిత్తయింది. దాంతో టోర్నీ నుంచి నిఖత్ రిక్తహస్తాలతో వెనుదిరిగింది. అయితే, నిఖత్ నిరాశపరిచినా.. హరియాణా బాక్సర్లు నూపుర్ షెరాన్, జాస్మిన్ లంబోరియా తమ విభాగాల్లో సత్తా చాటి భారత్‌కు రెండు పతకాలు ఖాయం చేశారు. మహిళల 80+ కేజీల విభాగంలో నూపుర్, 57 కిలోల కేటగిరిలో జాస్మిన్ సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లారు. దిగ్గజ బాక్సర్ హవా సింగ్ మనుమరాలైన 26 ఏళ్ల నూపుర్ క్వార్టర్‌ఫైనల్లో 4-1తో ఉజ్బెకిస్థాన్‌కు చెందిన ఒల్టినోయ్ సొతింబేవను చిత్తు చేసింది. మరో క్వార్టర్స్ బౌట్‌లో జాస్మిన్ 5-0తో ఉజ్బెకిస్థాన్ బాక్సర్ ఖుమోరాబోను మమజొనొవాపై గెలిచింది. సెమీఫైనల్స్‌లో ఓడినా వీళ్లకు కాంస్య పతకాలు దక్కుతాయి. ఇక..పురుషుల కేటగిరీలో జాదుమని సింగ్ (48 కి), అబినాష్ జమ్వాల్ (65 కి) క్వార్టర్‌ఫైనల్లో అడుగుపెట్టి పతకానికి ఒక్క విజయం దూరంలో నిలిచారు. కాగా, మరో భారత బాక్సర్ జుగ్నూ అహ్లావత్ (85 కి) తొలి రౌండ్ పరాజయంతో టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాడు.

భారత్-పాక్ మ్యాచ్‌కు తగ్గిన డిమాండ్!

పూర్తిగా అమ్ముడుపోని టికెట్లు

దుబాయ్: చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ అంటే టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడుపోతాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఈ రెండు జట్లు తొలిసారిగా తలపడనుండడంతో.. డిమాండ్ భారీగా ఉంటుందని అంచనా వేశారు. కానీ, ఆసియాకప్‌లో ఆదివారం జరిగే ఇండో-పాక్ మ్యాచ్ టికెట్లు ఇంకా అందుబాటులో ఉండడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. హైవోల్టేజ్ మ్యాచ్‌కు డిమాండ్ తగ్గడానికి అధిక ధరలే కారణమని తెలుస్తోంది. రెండు సీట్లకు రూ. 10,000 అన్నింటికంటే తక్కువ. వీఐపీ రాయల్ బాక్స్‌లో జతకు రూ. 2,30,700, స్కైబాక్స్ టికెట్ రూ. 1,67,851గా నిర్ణయించారు. ప్లాటినం రూ. 75,658, గ్రాండ్ లాంజ్ రూ. 41,153 లాంటి మధ్య శ్రేణి టికెట్లు కూడా సగటు ప్రేక్షకుడికి అందుబాటులో లేవు.

తుపాకీ గురిపెట్టి..క్రికెటర్ల దోపిడీ

బార్బడోస్‌లో ఘటన

బార్బడోస్: కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో సెయింట్ కిట్స్ నెవిస్ పాట్రియాట్స్ జట్టు ఆటగాళ్లు దోపిడీకి గురయ్యారు. ఆ క్రికెటర్లు, సీపీఎల్ అధికారి ఒకరు ఓ ప్రయివేట్ ఈవెంట్‌ను ముగించుకొని మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో హోటల్‌కు వెళుతూ మార్గమధ్యంలో ఆహారంకోసం ఒకచోట ఆగారు. ఆ సమయంలో కొందరు దొంగలు.. క్రికెటర్లు, ఆ అధికారిని తుపాకీతో బెదిరించి నగలు, ఇతర విలువైన వస్తువులు దోచుకొన్నారు. ఈక్రమంలో క్రికెటర్లు దొంగలను ప్రతిఘటించగా వారి మధ్య పెనుగులాట జరిగింది. పెనుగులాటలో దొంగలు ఓ తుపాకీని అక్కడే వదిలేసి పరారయ్యారు. ఈ ఘటనలో క్రికెటర్లు సురక్షితంగా ఉన్నారని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలి నుంచి పోలీసులు ఓ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు.

మస్క్‌ను వెనక్కి నెట్టిన ల్యారీ ఎల్లిసన్

ప్రపంచ కుబేరుల్లో అగ్రస్థానానికి



న్యూయార్క్: అమెరికన్ టెక్నాలజీ కంపెనీ ఒరాకిల్ సహ-వ్యవస్థాపకుడు ల్యారీ ఎల్లిసన్ ప్రపంచ ధనవంతుల జాబితాలో టెస్లా సారథి ఎలాన్ మస్క్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానానికి ఎగబాకారు. ఫోర్బ్స్ రియల్ టైం బిలియనీర్స్ లిస్ట్ ప్రకారం.. 81 ఏళ్ల ఎల్లిసన్ వ్యక్తిగత సంపద బుధవారం ఏకంగా 10,100 కోట్ల డాలర్లు (సుమారు రూ.8.89 లక్షల కోట్లు) పెరిగి మొత్తం రూ.39,570 కోట్ల డాలర్లకు (రూ.34.82 లక్షల కోట్లు) చేరుకుంది. ఒరాకిల్ షేరు ఒక్కరోజే ఏకంగా 41 శాతం పెరగడం ఇందుకు దోహదపడింది. 1992 తర్వాత ఒక్క రోజులో కంపెనీ షేరు ఇంత భారీగా పెరగడం ఇదే ప్రథమం. దాంతో ఒరాకిల్ మార్కెట్ విలువ 29,900 కోట్ల డాలర్ల మేర పెరిగి లక్ష కోట్ల డాలర్లకు చేరువైంది. ప్రస్తుతం సంస్థలో ఎల్లిసన్ 41 శాతం వాటా కలిగి ఉన్నారు. ఒరాకిల్ త్రైమాసిక పనితీరు మార్కెట్ అంచనాలను మించడంతోపాటు క్లౌడ్ వ్యాపారం భవిష్యత్‌పై అత్యంత ఆశావహ అంచనాలను విడుదల చేయడం కంపెనీ షేర్లు భారీగా ర్యాలీ తీశాయి. కాగా, ప్రపంచ కుబేరుల జాబితాలో 300 రోజులుగా అగ్రస్థానంలో కొనసాగుతూ వచ్చిన మస్క్ రెండో స్థానానికి జారుకున్నారు. ప్రస్తుతం ఆయన సంపద 38,500 కోట్ల డాలర్లకు (రూ.33.88 లక్షల కోట్లు) పరిమితమైంది.

మూడో రోజూ లాభాల్లో సెన్సెక్స్

ముంబై: స్టాక్ మార్కెట్‌లో అప్‌ట్రెండ్ బుధవారం నాడు కూడా కొనసాగింది. సెన్సెక్స్ 323.83 పాయింట్ల లాభంతో 81,425.15 వద్ద ముగియగా నిఫ్టీ 104.5 పాయింట్ల లాభంతో 24,973.10 వద్ద ముగిసింది. సెన్సెక్స్ లాభాలతో ముగియడం వరుసగా ఇది మూడో రోజు కాగా నిఫ్టీకి ఆరో రోజు. భారత-అమెరికా వాణిజ్య చర్చలు త్వరలోనే ఒక కొలిక్కి వచ్చే రావచ్చునన్న ఆశలు, జీఎస్‌టీ రేట్ల సవరణతో ఈ ఆర్థిక సంవత్సరం రెండో అర్ధ భాగంలో కంపెనీల ఆదాయాలు బాగా పుంజుకుంటాయన్నఅంచనాలు, ఎఫ్‌పీఐల కొనుగోళ్లు కూడా ఇందుకు తోడయ్యాయి.

● బుధవారం ప్రారంభమైన అర్బన్ కంపెనీ ఐపీఓకు మదుపరులు బ్రహ్మరథం పట్టారు. సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమైన కొద్ది సేపటికే ఇష్యూ మొత్తం సబ్‌స్క్రైబ్ అయింది. తొలి రోజు ముగిసే సరికి 3.13 రెట్లు సబ్‌స్క్రైబ్ అయినట్లు సమాచారం.

ఎంఎఫ్ లావాదేవీల్లో ఎన్ఎస్ఈ రికార్డు: మ్యూచువల్ ఫండ్ లావాదేవీల్లో 'ఎన్ఎస్ఈ ఎంఎఫ్ ఇన్వెస్ట్ ప్లాట్‌ఫాం' రికార్డు సృష్టించింది. బుధవారం ఈ వేదికపై రికార్డు స్థాయిలో 15 లక్షలకు పైగా లావాదేవీలు నమోదైనట్లు ఎన్ఎస్ఈ తెలిపింది. సభ్యులు, డిస్ట్రిబ్యూటర్ల నమ్మకం, మద్దతుతోనే ఇది సాధ్యమైందని ఎన్ఎస్ఈ పేర్కొంది.

బిజినెస్

రూ.35 తగ్గనున్న సిమెంట్ ధర

ఇండియా రేటింగ్స్

న్యూఢిల్లీ: జీఎస్‌టీ సంస్కరణలతో సిమెంట్ ధరలు దిగి రానున్నాయి. ఈ తగ్గింపు 50 కిలోల బస్తాపై రూ.30 నుంచి రూ.35 వరకు ఉంటుందని ఇండియా రేటింగ్స్ అంచనా. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ మార్కెట్‌లో బస్తా సిమెంట్ ధర కంపెనీని బట్టి రూ.330 నుంచి రూ.370 వరకు పలుకుతోంది. జీఎస్‌టీ ప్రయోజనాలను ఈ నెల 23 నుంచి వినియోగదారులకు బదిలీ చేయాలని కంపెనీలు భావిస్తున్నట్లు సమాచారం. అదే జరిగితే రిటైల్ మార్కెట్‌లోనూ బస్తా సిమెంట్ ధర రూ.30 నుంచి రూ.35 వరకు తగ్గుతుందని అంచనా.

ఎస్ఎస్ఎల్‌వీ తయారీ కోసం 3 కంపెనీలతో హెచ్ఏఎల్ ఒప్పందం

హైదరాబాద్(ఆంధ్రజ్యోతి బిజినెస్): 500 కిలోల కన్నా తక్కువ బరువు గల ఉపగ్రహాల ప్రయోగానికి స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికిల్ (ఎస్ఎస్ఎల్‌వీ) తయారీ కోసం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్), ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ (ఇన్-స్పేస్), ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో), న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) మధ్య సాంకేతిత బదిలీ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా హెచ్ఏఎల్ ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్లను సొంతంగా అభివృద్ధి చేయడంతో పాటు వాటి నిర్వహణ బాధ్యత కూడా స్వీకరిస్తుంది. ఇందుకోసం వచ్చే రెండేళ్లపాటు హెచ్ఏఎల్‌కు ఇస్రో అవసరమైన శిక్షణ ఇవ్వడంతోపాటు రాకెట్ల అభివృద్ధికి సాంకేతిక మద్దతునివ్వనుంది.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



11వ తేదీ			
హైదరాబాద్	535	విజయవాడ	550
వరంగల్	537	గోదావరి	545
చిత్తూరు	563	విశాఖపట్నం	555
		డజను గుడ్లు రూ. 72	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	118	విజయవాడ	137
వరంగల్	118	గుంటూరు	127
కరీంనగర్	118	ఒంగోలు	127
మహబూబ్‌నగర్	118	చిత్తూరు	111
కర్నూలు	118	నెల్లూరు	116
విశాఖపట్నం	141	అనంతపురం	116
గోదావరి	137		

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)



	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,10,510 ▲	1,01,300 ▲	1,40,000 ▲
విజయవాడ	1,13,000 ▲	1,07,000 ▲	1,28,270 ▲
విశాఖపట్నం	1,12,990 ▲	1,01,300 ▲	1,40,000 ▲
రాజమండ్రి	1,10,510 ▲	1,01,300 ▲	1,27,900 ▼
ప్రొద్దుటూరు	1,13,700 ▲	1,04,600 ▲	1,28,000 ▼
ముంబై	1,09,640 ▲	1,00,430 ▲	1,24,590 ▼

కృత్రిమ మేధతో ప్రపంచ జీడీపీకి అదనంగా రూ.1,382 లక్షల కోట్లు



న్యూఢిల్లీ: కృత్రిమ మేధ (ఏఐ) 21వ శతాబ్దిని నిర్వచించే టెక్నాలజీగా మారిందని, 2030 నాటికి ప్రపంచ జీడీపీకి ఇది 1570 కోట్ల డాలర్లు (రూ.1,382 లక్షల కోట్లు) జోడిస్తుందని ఫిక్కీ-బీసీజీ రూపొందించిన ఒక శ్వేతపత్రంలో అంచనా వేశాయి. అయితే ఏఐని అనుసరించే విషయంలో మాత్రం భారీ వ్యత్యాసాలున్నట్టు ఆ పత్రంలో తెలిపాయి. ప్రపంచ సమ్మిళిత వృద్ధికి ఏఐని ఒక సాధనంగా చేసుకోవాలని పిలుపు ఇచ్చాయి. ఏఐని అందరికీ అందుబాటులోకి తేవడానికి పరిశోధన, పెట్టుబడులు, నైపుణ్యాల కల్పన, నైతిక (రైజ్) నియమావళి అనుసరించాలని సూచించాయి. అందులోని ప్రధానాంశాలు...

● ఈ రంగంలో పరిశోధనలు, ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వ్రైవేటు సంస్థలను ప్రోత్సహించాలి.

● ఏఐని అందరికీ ప్రత్యేకించి వెనుకబడిన ప్రాంతాలకు అందుబాటులోకి తేవడం లక్ష్యంగా పెట్టుబడులు, మౌలిక వసతులు విస్తరించాలి.

● ఏఐ ప్రతిభలో వ్యత్యాసాలు తొలగించేందుకు సిబ్బందిలో నైపుణ్యాలకు మెరుగులు దిద్దడంతో పాటు ఏఐ పరిజ్ఞానాన్ని అందరూ భారీ ఎత్తున పంచుకునే వాతావరణం సృష్టించాలి.

● ఏఐ వ్యవస్థలు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా ఉండేలా చూసేందుకు శక్తివంతమైన వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.

23 నుంచి గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్

అమెజాన్ ఇండియా



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్, 2025 ఈ నెల 23 నుంచి ప్రారంభమవుతోంది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రైబర్లు ఒక రోజు ముందే ఇందులో పాల్గొనవచ్చు. ఈ ఫెస్టివల్‌లో 17 లక్షల మందికి పైగా అమ్మకందారులు తమ ఉత్పత్తులను అమ్మకానికి పెడుతున్నారు. ఇందులో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన అమ్మకందారులే 80,000 వరకు ఉంటారని అమెజాన్ ఇండియా డైరెక్టర్ (షాపింగ్ ఎక్స్‌పీరియన్స్) తోట కిషోర్ చెప్పారు. రెండు రాష్ట్రాల్లోని 700కుపైగా డెలివరీ కేంద్రాల ద్వారా ఈ సారి తమ కస్టమర్లకు సరుకులు అందించనున్నట్టు తెలిపారు. జీఎస్‌టీ రేట్ల సవరణతో ఈ ఏడాది 'అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్, 2025' అమ్మకాలు భారీగా పుంజుకుంటాయని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఈ ఫెస్టివల్ అమ్మకాల రద్దీకి అనుగుణంగా సరుకులను కొనుగోలుదారులకు అందించేందుకు లక్షన్నర మంది సీజనల్ ఉద్యోగులను అమెజాన్ ఇండియా నియమించింది. తెలంగాణ సహా దేశంలోని ప్రధాన నగరాల్లో కొనుగోలు దారులు ఎక్కువగా మిడ్ ప్రీమియం స్మార్ట్‌ఫోన్లు, టీవీల వంటి కన్జుమర్ ఎలక్ట్రానిక్ పరికరాలపై ఆసక్తి చూపిస్తున్నట్టు అమెజాన్ ఇండియా డైరెక్టర్ (కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్) జెబా ఖాన్ చెప్పారు.

ఈ ఏడాది వృద్ధి 6.9 శాతం

అంచనాలను పెంచిన ఫిచ్.. దేశీయ డిమాండ్ వృద్ధికి చోదకం



న్యూఢిల్లీ: అంతర్జాతీయ పరపతి రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ రేటింగ్స్ ఈ ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధిరేటు అంచనాను గతంలో ప్రకటించిన 6.5 శాతం నుంచి 6.9 శాతానికి పెంచింది. ఈ జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో బలమైన వృద్ధి నమోదవడంతో పాటు దేశీయంగా వినియోగం భారీగా పుంజుకోనుండటం ఇందుకు కారణంగా పేర్కొంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, ట్రంప్ సుంకాల నేపథ్యంలో పలు క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీలు, బహుళజాతి ఆర్థిక సంస్థలు 2025-26 ఆర్థిక సంవత్సరానికి భారత వృద్ధి అంచనాలను తగ్గిస్తూ వచ్చాయి. ఇలాంటి ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలోనూ వృద్ధి అంచనాలను పెంచిన తొలి అంతర్జాతీయ ఏజెన్సీ ఫిచ్. పైగా అన్ని ఏజెన్సీల్లోకెల్లా అత్యధిక వృద్ధిని అంచనా వేసింది కూడా ఇదే. దేశీయంగా వినియోగం భారీగా పెరగడంతో పాటు ట్రంప్ సుంకాల ప్రభావం నుంచి బయటపడేందుకు జీఎస్‌టీ రేట్ల తగ్గింపు దోహదపడగలదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నెలకుగాను ఫిచ్ విడుదల చేసిన గ్లోబల్ ఎకనామిక్ ఔట్‌లుక్ నివేదికలోని మరిన్ని విషయాలు..

● ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి 6.7 శాతం వృద్ధిని అంచనా వేయగా.. 7.8 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో పూర్తి ఆర్థిక సంవత్సరానికి వృద్ధి అంచనాను గతంలో ప్రకటించిన 6.5 శాతం నుంచి 6.9 శాతానికి పెంచుతున్నట్టు తెలిపింది.

● గడిచిన కొన్ని నెలల్లో అమెరికా-భారత్ మధ్య వాణిజ్య అనిశ్చితి పెరిగింది. భారత్‌పై తొలుత 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్.. ఆగస్టు 27 నుంచి 50 శాతానికి పెంచారు. భవిష్యత్‌లో ఈ సుంకం మళ్లీ దిగిరావచ్చని భావిస్తున్నాం. కానీ, అమెరికాతో వాణిజ్య సంబంధాలపై నెలకొన్న అనిశ్చితి వ్యాపార సెంటిమెంట్, పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపనుంది.

● ఈనెల 22 నుంచి అమల్లోకి రానున్న జీఎస్‌టీ రేట్ల తగ్గింపు ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయార్ధంతో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరంలో వినియోగం పెరిగేందుకు దోహదపడనుంది. దేశీయ డిమాండే వృద్ధికి ప్రధాన చోదకం. బలమైన గృహ ఆదాయం వినియోగానికి, సులభమైన ఆర్థిక పరిస్థితులు పెట్టుబడులకు ఊతమివ్వనున్నాయి.

● ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయార్ధంలో మాత్రం వృద్ధి కాస్త నెమ్మదించవచ్చు. 2026-27లో వృద్ధిరేటు 6.3 శాతంగా, 2027-28 ఆర్థిక సంవత్సరంలో 6.2 శాతంగా నమోదు కావచ్చని అంచనా.

● ఈ సారి మెరుగైన వర్షపాతం నమోదవడంతో పాటు అధిక స్థాయిలో ఆహార నిల్వలున్న నేపథ్యంలో ధరల సూచీ అదుపులోనే ఉండనుంది. ఈ ఏడాది చివరినాటికి వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 3.2 శాతంగా, 2026 చివరినాటికి 4.1 శాతంగా నమోదు కావచ్చని అంచనా.

● ఈ ఏడాది చివర్లో ఆర్‌బీఐ రెపోరేటును మరో 0.25 శాతం తగ్గించవచ్చు. వచ్చే ఏడాదిలో మాత్రం రెపో యథాతథంగా కొనసాగవచ్చు. ఆర్‌బీఐ 2027లో రెపోరేటును మళ్లీ పెంచేందుకు అవకాశాలున్నాయి.

రాజమండ్రిలో రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్

100 పడకల సామర్థ్యంతో ఏర్పాటు

హైదరాబాద్(ఆంధ్రజ్యోతి బిజినెస్): ఆంధ్రప్రదేశ్‌లో రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ సేవలను మరింత విస్తరించింది. తాజాగా రాజమండ్రిలో 100 బెడ్ల సామర్థ్యంతో కూడిన ఆస్పత్రిని బుధవారం ప్రారంభించింది. ఏపీలో రెయిన్‌బోకు ఇది మూడో హాస్పిటల్. విజయవాడ, విశాఖపట్నంలో ఇప్పటికే ఆస్పత్రులను నిర్వహిస్తోంది. అంతేకాదు, ఈ ఆర్థిక సంవత్సరంలో వరంగల్, గువాహటి తర్వాత రెయిన్‌బో ప్రారంభించిన మూడో హాస్పిటల్ కూడా ఇదే. ఈ విస్తరణతో కలిపి రెయిన్‌బో మొత్తం 9 నగరాల్లో 2,300 పడకల సామర్థ్యంతో కూడిన 22 హాస్పిటళ్లు, 5 క్లినిక్‌లను నిర్వహిస్తోంది.

ఎస్రీ ఇండియాతో ధ్రువ స్పేస్ ఒప్పందం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సొల్యూషన్స్ సంస్థ ఎస్రీ ఇండియాతో హైదరాబాద్ స్టార్టప్ ధ్రువ స్పేస్ అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ధ్రువ స్పేస్ తన ఆస్ట్రావ్యూ శాటిలైట్ ఇమేజరీ సర్వీస్‌ను ఎస్రీ ఇండియాకు చెందిన ఆర్క్‌జీఐఎస్ ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానించనుంది. తద్వారా 200కు పైగా ఉపగ్రహాల నుంచి భూమి పరిశీలనకు సంబంధించిన సమాచారాన్ని వినియోగదారులు మరింత సులభంగా పొందేందుకు వీలుపడనుంది.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి రత్న ప్రసాద్

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

ఏలూరు క్రైం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛంద సంస్థలు సమాజానికి అందిస్తున్న సేవలు అభినందనీయమని, ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా పని చేస్తున్నారని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలో న్యాయసేవాధికార సంస్థ భవనంలో బుధవారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని స్వచ్ఛంద సేవా సంస్థల కార్యకర్తలు, బాలలకు న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించే కార్యకలాపాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. రత్నప్రసాద్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వృద్ధులు, వివిధ ప్రతిభావంతులు, అనాథలు, బాలలకు, విద్యార్థులకు, ఆర్థికంగా వెనుకబడిన పౌరులకు అందించే సేవలపై మరింత చైతన్యాన్ని ప్రజలకు కల్పించాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఉచిత సేవలపై అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. డీసీపీవో సూర్యచక్రవేణి, సీడీపీవో తులసి, చైల్డ్‌రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకరరావు, జిల్లా కార్యదర్శి రవి, సోషల్ వర్కర్ మేతర అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.


ఎంపీ పాకా సత్యనారాయణను సత్కరించిన మహిళలు

మహిళల ఉపాధికి కృషి : ఎంపీ పాకా

నరసాపురం టౌన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మహిళలకు ఉపాధి కల్పించే దిశగా పరిశ్రమలు తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ అన్నారు. తెలగా కల్యాణ మండపంలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మహిళా సాధికారిత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారన్నారు. మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకు కేంద్రం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. వీటిపై మహిళలు అవగాహన పెంచుకోవాలన్నారు. తీర ప్రాంతంలో మహిళలకు సామాజిక, ఆర్థికంగా ఎదగాలన్నారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, మాజీ ఎమ్మెల్యే జానకిరామ్, డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్యవతి, డాక్టర్ ప్రకాష్, రావూరి ప్రసాద్, మునికోటి వెంకటేశ్వరావు, సత్య భారత్, ప్రతాప్, కౌన్సిలర్ వన్నెంరెడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కేవీకే కోఆర్డినేటర్ మల్లికార్జునరావుకు అవార్డు



ఉండి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఉండి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ఎస్.మల్లికార్జునరావు ఉత్తమ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఎంటామాలజీ అవార్డుకు ఎంపికయ్యారు. ఏరువాక ఫౌండేషన్ యాన్యువల్ అవార్డ్సు ఆఫ్ ఎక్సలెన్సీ అగ్రికల్చర్ 2024 అవార్డుకు ఎంపికైనట్లు బుధవారం ఆయన తెలిపారు. గుంటూరులో నిర్వహించే కిసాన్ మహోత్సవ 2025 కార్యక్రమంలో అవార్డును అందుకుంటారని ఏరువాక ఫౌండర్, డైరెక్టర్ గారప రాఘవరావు తెలిపారు. అవార్డుకు ఎంపికైన మల్లికార్జునరావును శాస్త్రవేత్తలు, సిబ్బంది అభినందించారు.


జిల్లా జట్టుకు ఎంపికైన బాలికలు

పెదవేగిలో క్రీడా జట్ల ఎంపిక పోటీలు

పెదవేగి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా 19 ఏళ్ల విభాగం క్రీడా జట్ల ఎంపిక పోటీలు పెదవేగిలోని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో బుధవారం ప్రారంభమయ్యాయి. నాలుగు రోజులపాటు జరిగే ఈ పోటీల్లో వివిధ క్రీడా పోటీలకు సంబంధించి జిల్లా జట్ల ఎంపిక చేస్తామని డీవీఈవో టి.శేఖర్‌బాబు తెలిపారు. తొలిరోజు పోటీల్లో ఆర్చరీ, బాక్సింగ్, జూడో, రగ్బీ, బీచ్ వాలీబాల్, కరాటే త్రైక్వాండో, ఫెన్సింగ్ క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచని క్రీడాకారులతో జిల్లా జట్లను ఎంపిక చేశామని ఆయన చెప్పారు. ఎంపిక పోటీల్లో గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ ఏవీ.శివప్రసాద్, ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.జయరాజు, ఇతర పీడీలు పాల్గొన్నారు.

చిన వెంకన్న క్షేత్రంలో 15న శ్రీకృష్ణజయంతి

ఆర్జిత సేవలు రద్దు.. 16న ఉట్టి పండుగ, గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): చిన వెంకన్న ఆలయంలో ఈనెల 15న శ్రీకృష్ణజయంతి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఈవో ఎన్వీ సత్యనారాయణమూర్తి తెలిపారు. అష్టమి మిగులు తిథితో పాటు రోహిణి నక్షత్రాన్ని పురస్కరించుకుని జరిగే ఈ ఉత్సవ నేపథ్యంలో స్వామివారికి నిత్యం నిర్వహించే ఆర్జిత కల్యాణం, నిత్యార్జిత సేవలను ఆరోజు రద్దు చేస్తున్నట్లు ఈవో వివరించారు. సాయంకాలం ఉత్సవం అనంతరం నివేద నాది కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈనెల 16న సాయంత్రం శ్రీవారి క్షేత్రం లో ఉట్టి పండుగ, గ్రామోత్సవం జరుగు తాయని భక్తులు పాల్గొనాలని కోరారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అత్తిలిలో హాల్ట్

అత్తిలి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): అత్తిలి రైల్వే స్టేషన్‌లో రెండు రైళ్లకు గురువారం నుంచి నుంచి నిలుపుదల చేస్తున్నట్లు రైల్వే అధికారులు బుధవారం తెలిపారు. 17479 పూరి - తిరుపతి ఎక్స్‌ప్రెస్ అత్తిలిలో ఉదయం 9.53గంటలకు ఆగుతుంది. 17481 నెంబర్‌తో బిలాస్‌పూర్ - తిరుపతి ఎక్స్‌ప్రెస్ కూడా అదే సమయంలో ఆగుతుంది. 18480 తిరుపతి - పూరి ఎక్స్‌ప్రెస్ అత్తిలిలో 20.33 గంటలకు, 17482 తిరుపతి - బిలాస్‌పూర్ రైళ్లు ఆగుతాయి. 17643 నెంబర్ చెంగల్పట్టు - కాకినాడ ఎక్స్‌ప్రెస్ 4.33 గంటలకు, 17656 నెంబర్ పుదుచ్చేరి - కాకినాడ రైళ్లు ఆగుతాయి. 17644 కాకినాడ - చెంగల్పట్టు ఎక్స్‌ప్రెస్ 16.43 గంటలకు, 17655 నెంబర్‌తో కాకినాడ - పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్ ఆగుతాయి. ఈ ఎక్స్‌ప్రెస్ రైళ్లు అత్తిలిలో రెండు నిమిషాలు ఆగుతాయని తెలిపారు. కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ కృషి ఫలితంగా ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ లభించినట్లు బీజేపీ మండల కార్యదర్శి రామిశెట్టి అయ్యప్ప తెలిపారు.


నూజివీడులోని ట్రిపుల్ ఐటీ ప్రవేశ ద్వారం

ఒత్తిడే కారణం..

రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ పరిధిలో గల ట్రిపుల్ ఐటీల్లో విద్యార్థులు డిప్రెషన్‌కు గురై ఆత్మహత్యలు నుంచి హత్యాయత్నానికి ప్రయత్నించే వరకు వెళుతున్న పరిస్థితులపై తీవ్ర చర్చకు దారి తీస్తోంది. నూజివీడు ట్రిపుల్ ఐటీలో సోమవారం ప్రొఫెసర్ గోపాలరాజుపై ఎంటెక్ విద్యార్థి వినయ్‌పురుషోత్తమ్ కత్తితో దాడిచేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చకు కారణమైంది.

(నూజివీడు టౌన్ - ఆంధ్రజ్యోతి)

- నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులు
- ఇప్పటి వరకు 11 మంది విద్యార్థులు బలవన్మరణం
- మూడేళ్లుగా ప్రశాంతం..
- ప్రొఫెసర్‌పై కత్తితో దాడి నేపథ్యంలో మళ్లీ కలకలం
- డిప్రెషన్‌కు గురికావడం వల్లే దాడి?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008లో ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ విద్యను అందించే ఉద్దేశంతో నూజివీడు, శ్రీకాకుళం, ఆర్కే వ్యాలీ, ఒంగోలులో ట్రిపుల్ ఐటీలను ఏర్పాటు చేశారు. ఇందులో ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్‌తో పాటు ఎంటెక్ విద్యను సైతం అందిస్తున్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్‌ను 6,600 మంది విద్యార్థులు చదువుతుండగా శ్రీకాకుళం, ఒంగోలు క్యాంపస్‌లకు చెందిన మరో 2,200 మంది విద్యార్థులు ఇక్కడే ఆవాసం పొందుతూ విద్యనభ్యసిస్తున్నారు. అదనంగా మరో 28 మంది విద్యార్థులు గెస్ట్ ఫ్యాకల్టీగా చేస్తూ ఎంటెక్ చదువుతున్నారు.

ఒత్తిడికి గురవుతున్నారిలా...

ట్రిపుల్ ఐటీల్లో ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ విద్యకు 10వ తరగతి నుంచి నేరుగా ప్రవేశాలు కల్పిస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఆర్జీయూకేటీ విద్యావిధానానికి అలవాటు పడే క్రమంలో ఒత్తిడికి గురై పలు సందర్భాల్లో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ఇప్పటి వరకు 11 మంది ఆత్మహత్యలకు పాల్పడగా, మరొకరు ఆత్మహత్యా యత్నం చేసి కొద్దిలో

ఆత్మహత్యల నుంచి హత్యాయత్నం వరకు..

బయటపడ్డారు. తాజాగా ఎంటెక్‌లో డిప్రెషన్‌కు గురైన విద్యార్థి ఏకంగా తనకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతుడిగా తీర్చిదిద్దే గురువుపైనే హత్యాయత్నానికి ప్రయత్నించటం మాత్రం ఇదే ప్రథమం.

పరిశీలన ఏదీ..?

విద్యార్థులు డిప్రెషన్‌కు గురవుతున్న సందర్భాల్లో తోటి విద్యార్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని వారికి ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఏర్పాటు చేస్తామని, గతంలో సంఘటనలు జరిగినప్పుడల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వ అధికారులు పేర్కొన్నారు. అయితే ఒకటి, రెండు కౌన్సెలింగ్ తరగతులు నిర్వహించి చేతులు దులుపుకున్నారే తప్ప విద్యార్థుల స్థితిగతులపై పూర్తి పరిశీలనను చేయలేదని ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు సంబంధించి విద్యార్థులతో ప్రత్యేక మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలనే అంశాన్ని తాజా సంఘటన బహిర్గతం చేస్తోంది.

●ఎంటెక్ విద్యార్థి వసతిగృహానికే పరిమితం కావడం, అందునా గెస్ట్‌ఫ్యాకల్టీగా ఉన్న వ్యక్తి హాజరుకాకపోవడం, ఎవరితోనూ కలవకపోవడం వంటి అంశాలు ముందుగా గుర్తించి అతనికి కౌన్సెలింగ్ నిర్వహించి ఉంటే ప్రొఫెసర్‌పై దాడి జరిగేది కాదు. మెరిట్ ఉన్న నిరు పేద విద్యార్థి నేడు ముద్దాయిగా మారేవాడు కాదు. తోటి విద్యార్థులు అడ్డుకోవడంతో ప్రొఫెసర్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. లేకుంటే..

ఇప్పటి వరకు 11 బలవన్మరణాలు...

నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో 2008 నుంచి ఇప్పటివరకు దాదాపు 11 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. 2014లో ముగ్గురు విద్యార్థులు జి.నవీన్‌కుమార్, వై.శ్రీకాంత్ ప్రసన్నకుమార్‌లు ఆత్మహత్యలు చేసుకోగా, రాత్రిపూట క్యాంపస్‌కు వచ్చిన పి.స్వాతి అనే విద్యార్థినిని నిర్ణీత సమయంలోపు క్యాంపస్‌కు రాలేదని, సెక్యూరిటీ తిప్పి పంపడంతో తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో ప్రమాదంలో మృతి చెందింది.

- 2017లో మరో ముగ్గురు వీణ, రమాదేవి, గోపీచంద్ అనే విద్యార్థులు క్యాంపస్‌లోనే బలవన్మరణం పొందారు.
- 2019లో భాగ్యలక్ష్మి అనే విద్యార్థిని 2021లో పరమేష్, గౌరీశ్వరీ అనేవారు క్యాంపస్‌లోని వసతిగృహంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు.
- 2022లో ముగ్గురు ఆత్మహత్యా యత్నం చేశారు. రామునాయుడు, మణికంఠ అనే విద్యార్థులు మృతిచెందగా, హారిక అనే విద్యార్థిని సకాలంలో గుర్తించడంతో ప్రాణాలతో బయటపడింది.
- మూడేళ్ల నుంచి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకపోవడంతో ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ప్రశాంత వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఎంటెక్ విద్యార్థి డిప్రెషన్‌కు లోనై ఏకంగా తనకు చదువుచెప్పే ప్రొఫెసర్‌పైనే కత్తితో దాడిచేయటం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

నలుగురి స్థానంలో ఒక్కరే...?

నూజివీడు ట్రిపుల్ ఐటీలో మొత్తం విద్యార్థులకు సంఖ్యను ప్రామాణికంగా తీసుకుంటే మొత్తం నలుగురు సైకాలజీ కౌన్సిలర్లు ఉండాలని సమాచారం. అయితే ఒక్కరు మాత్రమే ఉండటంతో విద్యార్థులకు కౌన్సెలింగ్ ప్రక్రియ అంతగా సాగటం లేదు. మూడు సైకాలజీ కౌన్సిలర్ పోస్టులు భర్తీ పై గవర్నింగ్ కౌన్సిల్ మీనమేషాలు లెక్కించడంతోనే ప్రస్తుత పరిస్థితి నెలకొంది. ఇటు డిప్రెషన్‌కు గురవుతున్న విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియ పడకేస్తోందనే ఆరోపణలు ఉన్నాయి.




జాతీయ, రాష్ట్రీయ రహదారులపై వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది

గంజాయి, డ్రగ్స్ రవాణాపై నిఘా

వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

ఏలూరు క్రైం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): గంజాయి, డ్రగ్స్, మద్యం అక్రమ రవాణాపై పోలీసులు నిఘా ఉంచారు. ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఆదేశాల మేరకు జిల్లాలో మంగళవారం రాత్రి 9 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకూ జాతీయ రహదారులు, రాష్ట్రీయ రహదారులలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తుల చొరబాటును నిరోధించడం, మద్యం, గంజాయి, డ్రగ్స్ పేలుడు పదార్థాల అక్రమ రవాణా అడ్డుకోవడం, శాంతి భద్రతలకు ముప్పుగా మారే అసాంఘిక శక్తులను గుర్తించడం, పోలీసు బృందాలు ఆకస్మికంగా ఆయా ప్రదేశాల్లోకి ప్రవేశించి ప్రయాణికుల బ్యాగ్‌లు, లగేజీని తనిఖీ చేశారు. అనుమానం కల్గిన వారి గుర్తింపు కార్డులను, ప్రయాణం ఎక్కడ నుంచి ఎక్కడికి వెళుతున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల భద్రతే పోలీసు ప్రధాన కర్తవ్యమని, భద్రతా చర్యలు కొనసాగుతూనే ఉంటాయని వెల్లడించారు.

పోలీస్ వ్యవస్థలో శిక్షణే కీలకం

తమిళనాడు డీజీపీ (శిక్షణ) డాక్టర్ సందీప్‌రాయ్ రాథోడ్

పెదవేగి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): పోలీస్ వ్యవస్థకు వన్నె తెచ్చేందుకు ప్రాథమిక స్థాయిలో అందించే శిక్షణే కీలకమని తమిళనాడు డీజీపీ (శిక్షణ) డాక్టర్ సందీప్‌రాయ్ రాథోడ్ అన్నారు. ఏలూరు జిల్లా పెదవేగిలోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రాన్ని (డీటీసీ) ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్, ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్‌తో కలిసి ఆయన సందర్శించారు. డీటీసీలో ట్రైనీలకు ఇస్తున్న శిక్షణ, కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు, ఆహార నాణ్యత పరిశీలించారు. ఈ సందర్భంగా రాథోడ్ మాట్లాడుతూ నేర నిరూపణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని, అలాంటి శిక్షణ తీసుకున్న సిబ్బందితో కూడిన పోలీస్‌శాఖ తన స్థాయిని మరింత ఉన్నతంగా మార్చుకుంటుందన్నారు. శిక్షణా సమయంలో కల్పించే మౌలిక సదుపాయాలు, అందించే ఆహారం నాణ్యత కూడా శిక్షకులకు ఎంతో అవసరమని స్పష్టం చేశారు. డీటీసీలో సిబ్బందికి అందించే ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పాఠ్యాంశాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, డీటీసీ డీఎస్పీ ప్రసాద్, నూజివీడు డీఎస్పీ కేవీవీఎస్వీ ప్రసాద్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు, డీటీసీ ఇన్‌స్పెక్టర్ రామారావు, పెదవేగి సీఐ సీహెచ్.రాజశేఖర్, సీఐ ఆకుల రఘు, ఆర్ఐ పవన్‌కుమార్ పెదవేగి ఎస్ఐ కె.రామకృష్ణ, దెందులూరు ఎస్ఐ శివాజీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


డీటీసీని పరిశీలిస్తున్న డాక్టర్ సందీప్‌రాయ్ రాథోడ్

బాలిక వైద్యానికి రూ.13 లక్షలు సాయం


కృతజ్ఞతలు తెలుపుతున్న తల్లిదండ్రులు

ఏలూరు టూటౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తలసీమియా వ్యాధితో బాధపడుతున్న 6ఏళ్ల బాలికకు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ చొరవతో రూ. 13 లక్షల ఆర్థిక సహాయం అందింది. ఉంగుటూరు గ్రామానికి చెందిన పిల్లా దుర్గా ప్రసాద్ కుమార్తె వైద్యానికి చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం చేయాలని ఎంపీని కోరారు. పీఎంఎన్ఆర్ఎస్ నిధుల నుంచి రూ.3లక్షలు, టీఎస్ఆర్ పథకంలో రూ.10 లక్షలు ఆర్థిక సహాయం చేశారు. బాలిక తల్లిదండ్రులు ఎంపీ మహేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.




ఎరువులుపరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

విజిలెన్స్ దాడులు.. ఎరువుల పట్టివేత

ఏలూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాల్లో విజిలెన్స్ రెవెన్యూ, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా పలుచోట్ల బుధవారం ఎరువుల దుకాణాలపై దాడులను నిర్వహించాయి. టి.నర్సాపురం మండలం బొర్రంపాలెంలో సత్యశ్రీనివాస ఎంటర్ ప్రైజెస్, విశ్వనాథ ఫెర్టిలైజర్స్, లక్ష్మి ఫెర్టిలైజర్స్, భీమవరంలో అన్నపూర్ణ ఫెర్టిలైజర్స్ నంద గోపాల్ ఆయిల్ ప్రొడ్యూసర్స్, సాయిలక్ష్మి దుర్గా అయ్యప్ప వెంకట రమణ మెన్యూర్ డిపోల్లో తనిఖీలు చేయగా అన్నపూర్ణ ఫెర్టిలైజర్స్ జనరల్ మర్చంట్స్‌లోరూ. 6లక్షల 98వేల 663 విలువైన 39.585 టన్నుల ఎరువుల వ్యత్యాసాన్ని గుర్తించి సీజ్ చేశారు. షాపు యజమానులపై కేసు నమోదు చేసినట్టు విజిలెన్స్ ఇన్స్‌పెక్టర్ పి.శివరామకృష్ణ, విజిలెన్స్ ఏవో జి.మీరయ్య, విజిలెన్స్ ఎస్ఐ సీహెచ్ రంజిత్ కుమార్, కె నాగరాజు, కె.సీతారాములు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వైద్యుడి మృతి



ఏలూరు క్రైం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఏలూరు సమీపంలోని ఆశ్రం ఆసుపత్రిలో పని చేస్తున్న ఒక వైద్యుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం ఇరుకుపాలెం గ్రామానికి చెందిన బత్తుల శివ రామకృష్ణ(38) ఆశ్రంలోని ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగంలో ఆరు నెలలుగా పనిచేస్తున్నారు. ఆయనకు వివాహం కాలేదు. ఆశ్రం ఆసుపత్రి ఆవరణలోని వైద్యుల క్వార్టర్స్‌లోనే ఉంటున్నారు. సోమవారం రాత్రి ఆయన అనారోగ్యంగా ఉన్నట్టు బయట కనిపించారు. అనంతరం మళ్లీ కనిపించలేదు. ఆయన స్నేహితులు మంగళవారం రాత్రి ఆయన రూమ్‌కు వెళ్లి చూడగా లోపల గడియ పెట్టి ఉంది.అర్ధరాత్రి సమయంలో పగులగొట్టి చూడగా ఇంజక్షన్ చేసుకున్న సిరంజి, బాటిల్ ఉన్నాయి. సమాచారం మేరకు రూరల్ ఎస్ఐ నాగబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృత దేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డాక్టర్ శివరామకృష్ణ కరోనా సమయంలో తన గ్రామంలో ఆసుపత్రి పెట్టి ఆర్థికంగా దెబ్బతిన్నారు. ఏ కారణం చేత ఆయన ఇంజక్షన్ చేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారో తెలియరాలేదు. ఆయన తల్లిదండ్రులు వ్యవసాయ కుటుంబం, ఆయన సోదరుడు బరోడా బ్యాంక్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. పోలీసులు ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృత దేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

వైద్య విద్యార్థులకు ట్రాన్స్‌పోర్ట్ మోత

- ట్రాన్స్‌పోర్ట్ నిమిత్తం అదనపు వసూళ్లు
- ఫీజులన్నీ కడితేనే హాల్‌టిక్కెట్లు
- ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థుల పాట్లు

ఏలూరు క్రైం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): వైద్య విద్యనభ్యసించే విద్యార్థులపై పరీక్షల వేళ ఫీజుల భారం మోపారు. సొమ్ము చెల్లిస్తేనే హాల్ టికెట్ ఇస్తామని మెలిక పెట్టారు. ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం ఫైనల్ పరీక్షలు ఈ నెల 15 నుంచి జరగనున్నాయి. ఈ నేపథ్యంలో వారి హాల్ టిక్కెట్లు నిలిపివేశారు. హాస్టల్ విద్యార్థులు నిర్వహణ ఫీజు పేరిట ప్రతి నెలా రూ.వెయ్యి కడుతూనే ఉన్నారు. గత మే నెల నుంచి అదనంగా బస్ ట్రాన్స్‌పోర్టు ఫీజు మరో రూ.500 చెల్లించాలంటూ ప్రిన్సిపాల్ ఆదేశాలు జారీ చేయడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తల్లిదండ్రులకు తెలపడంతో వారంతా మీడియాకు వివరించారు.

ఏలూరు వైద్య కళాశాల 2023 ఏప్రిల్ 26న 150 ఎంబీబీఎస్ మొదటి సంవత్సరానికి నేషనల్ మెడికల్ కమీషన్ అనుమతినిచ్చింది. రెండో బ్యాచ్‌కు కూడా 2024లో అనుమతి వచ్చింది. ప్రస్తుతం 300 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రి ఆవరణలో బాలికలు, బాలుర వసతి గృహాల్లోనే విద్యార్థులు ఉంటున్నారు. కొంత మంది డేస్కాలర్స్‌గా వస్తున్నారు. 2023లో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చేరిన వారికి, 2024లో ఎంబీబీఎస్‌లో చేరిన వారంతా ప్రతి నెలా రూ.వెయ్యి నిర్వహణ ఫీజు చెల్లించారు. మొదట్లో ప్రభుత్వం బస్సులు ఇవ్వకపోవడంతో ఆర్టీసీ అద్దె బస్సులతోనే తిప్పారు. ఆ తరువాత రెండుకొత్త ఏసీ బస్సులు రావడంతో ఆ బస్సుల్లోనే విద్యార్థులను ఏలూరు ప్రభుత్వాసుపత్రి నుంచి పాత బస్టాండ్ సమీపంలో ఉన్న డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయం వద్ద కళాశాలకు తీసుకెళ్లి తీసుకొస్తున్నారు. ప్రభుత్వాస్పత్రి నుంచి పాత బస్టాండ్ దగ్గర ఉన్న మెడికల్ కాలేజీకి మూడు కిలోమీటర్ల దూరం ఉంటుంది. విద్యార్థులు రూ.వెయ్యి చొప్పున 240మంది ప్రతి నెలా చెల్లిస్తున్నారు. ప్రతి నెలా రూ.2.4 లక్షలు వసూలు చేస్తున్నారు. ఇంత మొత్తం ఎందుకు వసూలు చేస్తున్నారని ఆరా తీయగా బస్సుల నిర్వహణ, మరమ్మతుల నిమిత్తమంటూ చెప్పుకొచ్చారు. హైదరాబాద్, చెన్నై వంటి దూరాలకు వెళ్లే ఏసీ బస్సులకే ఇంత మరమ్మతులు రావని సీనియర్ డ్రైవర్లు చెబుతున్నారు. విద్యార్థులపై అదనపు భారంగా మరో రూ.500 చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నార ని తెలుస్తోంది. వాస్తవానికి రోజూ ఎంతో మంది విద్యార్థులు ఆటోల్లోనే తమ ప్రయాణాన్ని కొన సాగిస్తున్నారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థులు మాత్ర మే కాలేజీకి వెళతారు. సెకండియర్ విద్యార్థులు కాలేజీ వెళ్లరు. ఏలూరు ప్రభుత్వాసుపత్రిలోనే క్లాస్ రూమ్, ఇతర ల్యాబ్‌లు ఉన్నాయి. అవసరాన్ని బట్టి కాలేజీకి వెళతారు. మే నెల నుంచి నెలకు రూ.500 బస్సు ఫీజు కూడా మొత్తం రెండు వేల రూపాయలు చెల్లించాలని అప్పుడే హాల్ టిక్కెట్లు ఇస్తామని వైద్య కళాశాల అధికారులు మొండికేశారు. దీనితో విద్యార్థుల తల్లిదండ్రులు మీడియా వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు రూ.వెయ్యి వసూలు చేసిన సొమ్ములు ఏవిధంగా ఖర్చవుతున్నాయో ఉన్నతాధికారులు పరిశీలన చేయాల్సి ఉంది. అదనంగా మరో రూ.500 విద్యార్థులపై భారం వేయడం సరికాదని తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.


ఏలూరు వైద్య కళాశాల వద్ద బస్సు

డీఎంఈ అనుమతి తీసుకున్నాం



కళాశాలకు ప్రభుత్వం రెండు బస్సులు ఇచ్చింది. వాటికి తరచూ మరమ్మతులు వస్తున్నాయి. అందుకే అదనంగా మరో రూ. 500 వసూలు చేస్తున్నాం. కాలేజీ డెవలప్‌మెంట్ సొసైటీ జూమ్ మీటిం గ్‌లో డీఎంఈ మాకు ఓరల్‌గా ఈ ఏడాది జూన్ 9న అనుమతినిచ్చారు. ప్రతి నెలా ఐదో తేదీ నాటికి చెల్లించాలని ఆ మేరకు విద్యార్థులకు తెలియజేశాం. బస్సుల మరమ్మతులకే ఎక్కువ అవుతున్నాయి. ఈ విషయాన్ని మళ్లీ డీఎంఏ దృష్టికి తీసుకెళ్తాం. ఫీజులు కడితేనే హాల్ టిక్కెట్లు ఇస్తామని చెప్పామే తప్ప బస్సు ఫీజుకోసం హాల్‌టిక్కెట్ ఆపుతామని చెప్పలేదు. బస్ ఫీజు కట్టకున్నా హాల్ టిక్కెట్లు ఇస్తాం.

\- డాక్టర్ పి.సావిత్రి, ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్య కళాశాల, ఏలూరు

హత్య కేసులో ఆరుగురి అరెస్టు

- రాజేశ్ హత్య కేసును ఛేదించిన పోలీసులు
- వివరాలు వెల్లిడించిన డీఎస్పీ శ్రావణ్ కుమార్



నిందితుల వివరాలు చెబుతున్న డీఎస్పీ

ఏలూరు క్రైం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఏలూరు రూరల్ మండలం కొమడవోలు పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో పూనూరి రాజేశ్‌ను హత్య చేసిన కేసులో ఆరుగురిని అరెస్టు చేశామని డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ చెప్పారు. డీఎస్పీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. కొమడవోలు ఇందిరమ్మ కాలనీలో నివాసముంటున్న పూనూరి రాజేశ్‌ను గత నెల ఆగస్టు 31న హత్య చేశారు. ఈ హత్యకు పాల్పడిన అదే కాలనీకి చెందిన కారు డ్రైవర్ బూరగ నాని అలియాస్ విజయ్ సూర్య అలి యాస్ విజయ్ అలియాస్ చిన్న నాని(29), ఏలూరు పెన్షన్ లైన్‌కు చెందిన పెయింటర్ సామంతుల అజయ్ సూర్య అలియాస్ బెస్సీ(29), ఏలూరు లక్ష్మీవారపు పేట రామాలయం గుడి ప్రాంతానికి చెందిన తాపీ పని చేసే లంకపల్లి రామకృష్ణ అలియాస్ బాబు(29)ఏలూరు గూడ్స్ షెడ్డు రోడ్డు రాజా లాడ్జీ సమీపంలో నివాసం ఉంటున్న లారీ డ్రైవర్ సిగిరెడ్డి సుధాకర్ అలి యాస్ సుధ(27), ఏలూరు కొత్తపేటకు చెందిన పండ్ల వ్యాపారి ఉగ్గిన షణ్ముక వేణుగోపాల్ అలియాస్ వేణు(25), ఏలూరు గన్‌బజార్ నూకాలమ్మ గుడి దగ్గర నివాసం ఉంటున్న పెయింటర్ కటారి పూర్ణ చంద్రశేఖర్(25)లు కలిసి హత్య చేశారు. వీరంతా కలిసి ఏలూరు మెయిన్ బైపాస్ రత్నాస్ రెస్టారెంట్ వెనుక బుధవారం ఉన్నట్టు సమాచారం అందడంతో వన్‌టౌన్ సీఐ జి.సత్యనారాయణ తన సిబ్బందితో వెళ్లి అరెస్టు చేశారని వెల్లడించారు. వీరి నుంచి హత్యకు విని యోగించిన కారు, కత్తులు స్వాధీనం చేసుకున్న ట్టు వెల్లడించారు. ఇందిరమ్మ కాలనీలో పూనూరి రాజేష్‌కు అదే కాలనీలో ఉంటున్న నానికి పాతగొడవలు ఉన్నాయని, ఈ నేపథ్యంలోనే రాజేశ్‌ను హత్య చేస్తే తానే నాయకుడిగా ఉండ వచ్చని భావించి తన స్నేహితుల సహకారంతో ఈ హత్య చేశాడని వెల్లడించాడు. వీరంతా నకిలీ పోలీసులుగా ఏలూరు పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ ప్రేమ జంటలను బెదిరిస్తూ సొమ్ములను కూడా వసూలు చేశారని తమ విచారణలో వెల్ల డైందన్నారు. వీరిపై రౌడీషీటు ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు. కేసు దర్యాప్తులో వన్‌టౌన్ సీఐ జి.సత్యనారాయణ, టూటౌన్ సీఐ కె.అశోక్ కుమార్, ఎస్ఐ బి.నాగబాబు, ఏఎస్ఐ సురేశ్, హెడ్‌కానిస్టేబుల్ సత్యారావు, కానిస్టేబుళ్లు వి.నాగార్జున, ఆర్.మోహన్, పి.నాగరాజు, ఎండీ రూహెళ్ళ, ఎన్.శేషుకుమార్‌లు పాల్గొన్నట్టు డీఎస్పీ చెప్పారు.

వైసీపీ అన్నదాత పోరు అర్థరహితం : ఘంటా

కామవరపుకోట, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): వైసీపీ నిర్వహించిన అన్నదాత పోరు అర్థరహితమని చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల్లో వైసీపీ ఆదరణ కోల్పోయిందన్నారు. ఎరువుల కొరత జిల్లాలో ఎక్కడాలేదని, ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుందని జిల్లా యంత్రాంగం కూడా విజిలెన్స్‌తో సమగ్ర తనిఖీలు జరిపించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కావాల్సినన్ని ఎరువులు సరఫరా చేస్తోందని గుర్తు చేశారు.

రేపు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం ఈ నెల 12న ఏలూరు కేపీడీటీ ఎయిడెడ్ హైస్కూల్లో నిర్వహిస్తున్నట్టు స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ కార్యదర్శులు కె.అలివేలు మంగ, కె.దుర్గాప్రసాద్ తెలిపారు. మండల, డివిజనల్ స్థాయిల్లో నిర్వహించనున్న క్రీడాపోటీలు, జిల్లాస్థాయి క్రీడా ఎంపికల తేదీలు, వేదికల గురించి చర్చించి, ఖరారుచేస్తామన్నారు. అన్ని యాజమాన్యాల పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

పౌష్టికాహార మహోత్సవం 17వ తేదీకి మార్పు

ఏలూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): జాతీయ పౌష్టికాహార మహోత్సవాన్ని ఈ నెల 17వ తేదీకి మార్పు చేశారు. ప్రతీ ఏటా వారోత్సవాలను సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు జిల్లా అంతటా నిర్వహించే వారు. ఈ సారి మాసోత్సవాలను చేయాలని మార్గదర్శకాలను కూడా జారీ చేయగా, దాని ప్రకారం ఈ నెల 12 నుంచి పోషణ్ మహ్ పేరుతో అంగన్‌వాడీ, స్కూల్ కాంప్లెక్సు, పబ్లిక్ ప్రాంతాల్లో ఊబకాయం వలన తలెత్తే అనర్థాలు, పౌష్టికాహారం పిల్లలకు తల్లిదండ్రులు ఏ విధంగా అందించాలన్న అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. ఈ కార్యక్రమాలను 17వ తేదీకి వాయిదా వేస్తూ సర్క్యులర్ జారీ చేశారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలంటూ అధికారులకు సర్క్యులర్‌లో సూచించారు.

ఏరియా ఆస్పత్రిని ట్రైబల్ సబ్ ప్లాన్‌లో చేర్చడంపై హర్షం

చింతలపూడి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): చింతలపూడి ఏరియా ఆసుపత్రిని ట్రైబల్ సబ్ ప్లాన్‌లో చేర్చడంపై ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోండ్రు దేవ, గుమ్మిశెట్టి భారతి హర్షం వ్యక్తం చేశారు. ఏరియా ఆసుపత్రిగా చేసినా ఈ ఆసుపత్రిలో పనిచేయడానికి డాక్టర్లు ఉత్సాహం చూపకపోవడంతో వచ్చిన వారు సెలవుపై వెళ్ళడం, డిప్యుటేషన్‌పై వెళ్లారని, దీంతో ఆసుపత్రికి వచ్చే పేద బడుగు వర్గాల వారికి అసౌకర్యం కలుగుతుందన్నారు. ఈ విషయం ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రభుత్వం దృష్టికి తేవడంతో పలు ఆసుపత్రులను ఈ ట్రైబల్ సబ్ ప్లాన్‌లో చేర్చుతూ ఉత్తర్వులిచ్చారని, జీవో విడుదలైందని, దీని వలన డాక్టర్లు, సిబ్బందికి జీతాలు పెరిగే అవకాశం ఉందని, మందుల బడ్జెట్ కూడా పెరుగుతుందన్నారు.

కావూరి వాణిశ్రీ నియామకంపై హర్షం

ఏలూరు రూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఏలూరు నియోజకవర్గం జనసేన నగర ప్రధాన కార్యదర్శి న్యూఅశోక్ నగర్‌కు చెందిన కావూరి వాణిశ్రీ నియమితులయ్యారు. కార్పొరేషన్ డైరెక్టర్ల జాబితాను ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. వాణిశ్రీని ప్రకటించడంపై జనసేన శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. తనకు పదవి రావడానికి కృషి చేసిన విజయవాడ ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. పలువురు జనసేన వీర మహిళలు బుధవారం వాణిశ్రీకి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు.

22 నుంచి శారద శరన్నవరాత్రి మహోత్సవాలు

ఏలూరుకార్పొరేషన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): పవరుపేటలోని చదలవాడ వారి వీధిలోని శ్రీకంచికామకోటి పీఠ హేలాపురి సంస్కృత వేద స్మార్త ప్రయోగ పాఠశాల ఆవరణలో ఈ నెల 22 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు శారద శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ప్రయోగ పాఠశాల అధ్యక్షులు పి.కె.ఎస్.ఆర్. అయ్యంగార్, కార్యదర్శి సీతంరాజు చక్రధర్, అదనపు కార్యదర్శి జోస్యుల వేంకట సూర్య జయేంద్రశర్మలు తెలిపారు. శరన్నవరాత్రుల్లో ప్రతీరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. 22న అమ్మవారికి కామాక్షి దేవిగా, 23న బాల త్రిపుర సుందరిదేవిగా, 24న గాయత్రిదేవిగా, 25న అన్నపూర్ణాదేవిగా, 26న లలితా త్రిపుర సుందరిదేవిగా, 27న మహాచండీ దేవిగా, 28న శ్రీ మహాలక్ష్మీ దేవిగా, 29న సరస్వతిదేవిగా, 30న దుర్గాదేవిగా, అక్టోబరు 1న మహిషాసుర మర్దినిగా, 2న రాజరాజేశ్వరిదేవిగా అలంకరించనున్నట్టు తెలిపారు.

సభ్యుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు రూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగలపై అత్యాచారాల నిరోధక, విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీలో సభ్యుల నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు సాంఘిక సంక్షేమశాఖ అధికారి విశ్వమోహన్‌రెడ్డి తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన ఐదుగురు సభ్యులు, ఓసీ, వెనుకబడిన వర్గాలకు చెందిన ముగ్గురు సభ్యుల నియామకానికి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. దరఖాస్తుదారులు ఏలూరు జిల్లా వాసులై ఉండాలని, తమ వివరాలతో పాటు సామాజిక కార్యకర్తలుగా వారి అనుభవం, సాధించిన విజయాలు, ప్రగతి వివరాలతో బయోడేటాను దరఖాస్తుతో జతచేయాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఎస్సీ సంక్షేమం, సాధికారత అధికారి, సాంఘిక సంక్షేమ శాఖ, అమీనా పేట, ఏలూరు వారి కార్యాలయానికి ఈనెల 30వ తేదీ సాయంత్రం 5గంటలలోపు అందేలా పంపాలని విశ్వమోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఇడా ప్లాట్లు లబ్ధిదారులకు అప్పగించాలని విజ్ఞప్తి

ఏలూరుటూటౌన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ఇడా)ప్లాట్లు లబ్ధిదారులకు అప్పగించాలని సీఎం చంద్రబాబుకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి విజ్ఞప్తి చేశారు. అనంతపురంలో జరుగుతున్న సూపర్ సిక్స్ - సూపర్‌హిట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఎమ్మెల్యే చంటి విజ్ఞప్తి చేశారు. వైసీపీ హయాంలో మధ్యతరగతి కుటుంబాలకు ఇడా ఆధ్వర్యంలో దొండపాడులో 74 ప్లాట్లు వేసి విక్రయించారని, 74మంది నుంచి నగదును ఇడాకు జమ చేశారు. అయినా వారి ప్లాట్లను ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో లబ్ధిదారులు ఆందోళనలో ఉన్నారని అన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు స్పందించి ఏలూరు జిల్లా కలెక్టర్‌కు పూర్తిస్థాయిలో నివేదిక పంపాలని ఆదేశాలు జారీ చేసినట్టు ఎమ్మెల్యే చంటి తెలిపారు.

ఆపదలో ఉన్న ప్రతి ఒక్కర్ని ప్రభుత్వం ఆదుకుంటుంది

కొయ్యలగూడెం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న ప్రతి ఒక్కర్ని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక మార్కెట్ యార్డు వద్ద పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వచ్చిన చెక్కులు అందజేశారు. అనంతరం కొయ్యలగూడెంలో జరిగే స్త్రీశక్తి పథకం విజయోత్సవ సభ ఏర్పాట్లు పరిశీలించారు. కూటమి నాయకులు కరాటం ఉమా, గడ్డమనుగు రవికుమార్, శీలం వెంకటేశ్వరరావు, ముగపర్తి సోంబాబు, పారేపల్లి రామారావు, మండల జనసేన అధ్యక్షుడు తోట రవి, మండల టీడీపీ అధ్యక్షుడు పారేపల్లి నరేశ్, మండల బీజేపీ అధ్యక్షుడు గొలిశెట్టి శ్రీను పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ ధర్నా



ఏలూరు కార్పొరేషన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): కుమ్మరిరేవు ప్రాంతంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా నిరుపేదలు ఉంటున్నా కనీస సౌకర్యాలు లేవన్నారు. సీపీఎం నాయకులు జె.గోపి, ఎం.ఇస్సాకు, యేసుబాబు, దుర్గారావు, త్రిమూర్తులమ్మ, రాణి, కళావతి, నాగమణి, రామకృష్ణ, కారం భాస్కర్, పిల్లి రామకృష్ణ, పంపన రవికుమార్ పాల్గొన్నారు.

ఆధునిక బోధనా మెలకువలపై అధ్యాపకులకు శిక్షణ

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆధునిక విద్యావిధానాలు, నూతన అభ్యాస, బోధనా మెళకువలపై కళాశాల అధ్యాపకులకు స్థానిక సీఆర్ఆర్ బీఈడీ కళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం బుధవారం ముగిసింది. సాంకేతికత ఆధారిత విదానాలు, క్రియాశీల అభ్యాస వ్యూహాలు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం తదితర అంశాలను ముంబై ఐఐటీ ఎడ్‌టెక్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రిజు థన్కచన్ వివరించారు.

గ్రామాల్లో చెత్త సేకరణ పక్కాగా నిర్వహించాలి

లింగపాలెం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): చెత్తసేకరణను పక్కాగా చేపట్టాలని జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీహరి అన్నారు. రంగాపురంలో శానిటేషన్ పనులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రతిరోజూ చెత్తసేకరణ కార్యక్రమం పక్కాగా చేపట్టామన్నారు. ప్రజలకు తడి,పొడి చెత్త సేకరణ, ఐవీఆర్ఎస్ కాల్స్‌పై అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీవో ఎ.సుందరి, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, సుగుణరాజు పాల్గొన్నారు.

భూ..ఘోష!

(5వ పేజీ తరువాయి)

అధికారులు ఆ దిశగా దృష్టి సారించలేదు. మొత్తంగా నూజివీడులో దాదాపు 500 ఎకరాల్లో భూములు ఈ విధంగా నిషేధిత భూముల జాబితాలో ఉండటంతో కోట్ల విలువ చేసే ఆస్తులు ఉన్నా అవి ఎందుకూ పనికి రాని పరిస్థితి ఏర్పడిందని పట్టణవాసులు వాపోతున్నారు.

కాగితాలపైన క్రయవిక్రయాలు : పట్టణంలో నిషేధిత భూముల జాబితాలోవున్న ప్రైవేటు భూములపై రెవెన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టి సారించకపోవడంతో సదరు భూముల క్రయ విక్రయాలు అన్ని సాదాబైనామా కింద జరుగుతోంది. నూజివీడు పట్టణంలో ప్రభుత్వ మార్కెట్ విలువ గజం భూమి నాలుగు వేల నుంచి 19 వరకు ఉండగా బహిరంగ మార్కెట్లో మాత్రం పది వేల నుంచి 60 వేల మధ్య పలుకుతోంది. ఇలా కోట్లాది రూపాయల విలువ గల భూములు నిషేధిత భూముల జాబితాలో రెవెన్యూ అధికారులు తమ తప్పిదాల వల్ల చేర్చడంతో దాదాపు పదేళ్లుగా వందల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. దీనిపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక అవసరం

పంచాయతీ సిబ్బందికి అధికారుల దిశానిర్దేశం - సమన్వయంతో పనిచేయాలని సూచన

ఏలూరు రూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి):మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ పురోగతి సూచిక 2.0 వెర్షన్‌పై సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు, అన్ని గ్రేడ్ల కార్యదర్శులకు, మండల పరిధి అధికారులకు ఎంపీడీవో వెన్నా శ్రీలత అధ్యక్షతన ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్జీఎస్ఏ యాన్యువల్ యాక్షన్ ప్లాన్ 2025-26 పై అవగాహన కల్పించారు.పీఏఐ పోర్టల్ ద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధి వాటి సరళీకృత ఆర్థిక విధానాలు వివరించారు. ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేలా అభివృద్ధి కార్యక్రమాలు ఉండాలన్నారు. గ్రామాలలో పేదరిక నిర్మూలన కోసం మొత్తం 17 లక్ష్య సాధన విధానాలను ప్రవేశ పెట్టామన్నారు.



పెదపాడులో నిర్వహిస్తున్న మండల సమావేశం

● పెదవేగి: పంచాయతీలు ఒక సమగ్రమైన ప్రణాళికను ఏర్పరుచుకుని, తదనుగుణంగా ఆదాయ మార్గాలు పెంపొందించుకోవాలని పెదవేగి ఎంపీడీవో పి.శ్రీనివాస్ అన్నారు. పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సర్పంచ్‌లు, కార్యదర్శుల శిక్షణ కార్యక్రమంలో ఆయన వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి అనేక రకాల సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. దీనిలో భాగంగా పంచాయతీ సర్పంచ్, అధికారులు గ్రామస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి, గ్రామాభివృద్ధికి అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించి, నిర్ణయాలు తీసుకుని, పంచాయతీలను అభివృద్ధి పథంలో నిలపాలన్నారు. తహసీల్దారు ఎస్వీ.భ్రమరాంబ, అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

● పెదపాడు: గ్రామాల సమగ్ర అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి ఆయా గ్రామాల పరిధిలోని శాఖల మధ్య పూర్తిస్థాయి సమన్వయంతోనే సాధ్యమని పెదపాడు ఎంపీడీవో కార్యాలయ ఏవో ఇందిరా కుమారి తెలిపారు. గ్రామ, పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల సిబ్బందితో పెదపాడు ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం బుధవారం జరిగింది. పంచాయతీలకు వచ్చే నిధులు, వాటి వినియోగం, అలాగే ఇతర శాఖలు చేపట్టే అభివృద్ధి పనులు, వాటిని సమన్వయం చేసుకోవడం ద్వారా గ్రామాభివృద్ధి పనులు ఎలా నిర్వహించుకోవాలో సూచనలు చేశారు. వట్లూరు ఈవో ఎం.శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఝాన్సీ నిర్మల కుమారి, కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● లింగపాలెం: ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో ఎ.సుందరి అన్నారు. లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులకు పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్(పీఏఐ)పై శిక్షణ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

● దెందులూరు:గ్రామాల పురోగతిపై ప్రత్యేక ప్రణాళికతో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ముందుకెళ్లాలని ఎంపీడీవో కంతేటి శ్రీదేవి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు అధికారులతో పంచాయతీల పురోగతి అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ నిర్వహించారు. వెలుగు శాఖ ఏపీఎం సురేశ్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

● కామవరపుకోట: అన్ని శాఖలూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని కామవరపుకోట ఎంపీడీవో ఎస్.సరళకుమారి పేర్కొన్నారు.మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీటీసీలకు, సర్పంచ్‌లకు, వివిధ శాఖల అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు ఒక రోజు శిక్షణ నిర్వహించారు. శాఖాపరంగా లక్ష్యాలు సాధించుకునేందుకు తీసుకోవాల్సిన నిర్ణయాలపై ఎంపీడీవో వివరించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రిన్సిపల్ డీపీఆర్‌సీ, జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి సూచన మేరకు పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్‌లో భాగంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణనిచ్చినట్టు తెలిపారు. మండల విద్యాశాఖాధికారి డి.సుబ్బారావు, మండల వ్యవసాయ శాఖాధికారి ముత్యాలరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వీరకుమారి, ఎంఈఓ-2 ప్రశాంతకుమార్ పాల్గొన్నారు.

అవసరం మేరకే ఎరువులు వాడండి

రైతులకు ఎమ్మెల్యేలు, అధికారుల సూచన



జీలుగుమిల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలరాజు

పోలవరం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి):జిల్లాలోని అవసరం మేరకు ఎరువులు పంపిణీ చేస్తున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా అన్నారు. బుధవారం పోలవరం మండలం ప్రగడపల్లి, వింజరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో రైతులకు జరుగుతున్న ఎరువుల పంపిణీని స్వయంగా పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ పట్టిసీమ, ప్రగడపల్లి, వింజరం సొసైటీల పరిధిలో ఎరువుల అమ్మకాల కౌంటర్లు తక్కువగా ఉండటంతో రైతులు అధిక సంఖ్యలో రావడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రగడపల్లి సొసైటీలో 12 మెట్రిక్ టన్నుల యూరియా మంగళవారం పంపిణీ చేశామని, వింజరం సొసైటీ రైతులు కూడా అక్కడికి చేరుకోవడంతో రద్దీ వలన తాత్కాలిక ఎరువుల కొరత ఏర్పడిందన్నారు.

● పెదవేగి: వరి పంటలో యూరియా వాడకం పరిమితంగానే ఉండాలని ఏలూరు ఉద్యాన శాఖ సహాయ సంచాలకుడు కె.సంతోశ్ అన్నారు. పెదవేగి కొప్పాక, అంకన్నగూడెం రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. యూరియాను ఒకేసారి ఎక్కువ మోతాదులో వాడకుండా దశలవారీగా వేయాలన్నారు. కొప్పాక సర్పంచ్ పి.భాస్కర దీక్షితులు, పెదవేగి మండల వ్యవసాయాధికారి సీహెచ్.శ్రీనివాస్, ఉద్యానశాఖాధికారిణి, ఎం.రత్నమాల, ఏఈవో సిద్ధయ్య పాల్గొన్నారు.

● జీలుగుమిల్లి: యూరియాను మోతాదుకు మించి వినియోగించడం వల్ల కలిగే అనర్థాలను రైతులకు వ్యవసాయాధికారులు వివరించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బర్రింకలపాడు క్యాంపు కార్యాలయం వద్ద ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎరువుల కొరత ఎక్కడా లేదన్నారు.

నియోజకవర్గంలో 24 సొసైటీ పరిధిలో 370 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. తప్పుడు ప్రచారంతో రైతుల్ని మభ్య పెట్టే వారిపై నిఘా ఉంచామన్నారు. జీలుగుమిల్లి, బుట్టాయగూడెం ఏవోలు కె.గంగాధరం, పసుపులేటి రాము, సుంకవల్లి సాయి, ఎంపీటీసీ నాలి శ్రీను ఉన్నారు.

● టి.నర్సాపురం: మండలంలో ఎరువుల కొరత లేదని జనసేన మండలాధ్యక్షుడు, మద్యాహ్నపువారిగూడెం సొసైటీ చైర్ పర్సన్ అడపా నాగరాజు తెలిపారు. మద్యాహ్నపువారిగూడెం సొసైటీలో ఎరువులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అవసరానికి సరిపడా ఎరువులు ఉన్నాయన్నారు. దాసరి నాగదుర్గారావు, మద్యాహ్నపు వేణులు, రైతు దాసరి నరసింహారావు, సీఈఓ పి.భుజంగరావు పాల్గొన్నారు.

● చింతలపూడి: యూరియాకు కొరతలేదని ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ పేర్కొన్నారు. ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో 331 టన్నుల యూరియా నిల్వ ఉందన్నారు. రైతులు అవసరం మేరకే ఎరువులు వాడాలన్నారు. ఖరీఫ్ పంటకు ఇప్పటి వరకు యూరియా 33వేల 762 మెట్రిక్ టన్నులు అవసరం కాగా 33 వేల 560 టన్నులు సరఫరా చేశామన్నారు.సెప్టెంబరు నెలలో 7 వేల 449 టన్నులు అవసరంకాగా 2 వేల 379 మెట్రిక్ టన్నులు సరఫరా చేశామన్నారు. రైతులందరికీ యూరియా సరఫరా చేస్తామని, కొరతలేదని ఆయన స్పష్టం చేశారు.

● పెదపాడు: అవసరానికి మించి ఎరువులు, పురుగు మందులు వాడితే చీడపీడల సమస్య అధికమవుతుందని ఏలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు అనీల్‌కుమారి తెలిపారు. పెదపాడు మండలం వట్లూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వ్యవసాయాధికారుల సలహా, సూచనలు పాటించాలన్నారు. ఏవో షేక్ ఇమామ్ ఖాసిం, వట్లూరు సొసైటీ కార్యదర్శి కర్రె బాలస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

చింతలపూడి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి) : సీతానగరం హైస్కూల్లో విద్యార్థులకు మాజీ జడ్పీటీసీ టి.రాధారాణి, టీడీపీ నాయకులు కక్కిరాల నాగేశ్వరరావులు బహుమతులు అందించారు. గత నెలలో ఆటల పోటీలు నిర్వహించగా బహుమతులు అందిస్తానని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మంత్రి దృష్టికి లింగపాలెం, చింతలపూడి సమస్య

చింతలపూడి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): చింతలపూడి, లింగపాలెం మండలాలను ఏలూరు రెవెన్యూ డివిజన్‌లో విలీనం చేయాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల సౌలభ్యం కోసం ఏలూరు రెవెన్యూ డివిజన్‌లో విలీనం చేయాలని కోరారు.

రైతులు పంటలను నమోదు చేయించుకోవాలి

లింగపాలెం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): రైతులు తమ పంటలను ఈ-క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని చింతలపూడి వ్యవసాయ సహాయ సంచాలకులు వైసుబ్బారావు సూచించారు. మండలంలో ములగలంపాడు, అన్నపనేనివారిగూడెం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి వి.ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. నానో యూరియా అందుబాటులో ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ దొడ్డిగర్ల రవీంద్ర, బొల్లిన పుల్లారావు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే దోమల నిర్మూలన సాధ్యం

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): దోమల నిర్మూలన ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని అసిస్టెంట్ మలేరియా అధికారి గోవిందరావు అన్నారు. స్థానిక రజకుల పేట, మురికివాడల్లో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మలేరియా విభాగం సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ దోమల లార్వాలను ప్రజలకు ప్రత్యక్షంగా చూపిస్తూ, దోమల నిర్మూలన ఆవశ్యకతను వివరించారు. అన్ని పీహెచ్‌సీలు, ప్రభుత్వాసుపత్రుల్లో డెంగీ పరీక్షలను ఉచితంగా చేస్తారని, జ్వరంవస్తే ప్రభుత్వాసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, మురళి పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయానికి స్థలం సేకరణ

టి.నర్సాపురం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి స్థలం సేకరించినట్టు గురుస్వామి కాళ్ళీడి రాంబాబు స్వామి తెలిపారు. మండలంలోని బొర్రంపాలెం పంచాయతీ సూరంపూడి గట్టుపై అయ్యప్పస్వామి ఆలయం నిర్మిస్తున్నట్టు తెలిపారు. గురుస్వామి రాంబాబు, కమిటీ చైర్మన్ వట్టి రాధాకృష్ణలు మాట్లాడుతూ కార్తీకమాసంలో ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు. కమిటీ కార్యదర్శి చిట్లూరి కాశీవిశ్వేశ్వరరావు, కోశాధికారి ఎం.సత్యనారాయణ, పి.శివయ్య సత్యనారాయణ పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే గణేశ్ ఉత్సవాలు విజయవంతం

ఏలూరు రూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగాయని ఆంధ్రప్రదేశ్ గణేశ్ ఉత్సవ కమిటీ నాయకులు పేర్కొన్నారు. గణేశ్ ఉత్సవాలు ముగిసిన నేపథ్యంలో బుధవారం ఎన్ హోటల్లో జరిగిన మీడియా సమావేశంలో ఏలూరు జిల్లా అధ్యక్షుడు నారా శేష, వేణుగోపాల్, నాని, పైడేటి రఘు, రాజనాల రామచంద్రరావు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ అనుమతితో ఎవరికీ ఇబ్బంది లేని విధంగా మండపాలు ఏర్పాటు, ప్రభుత్వ సహకారంతో ఉచిత విద్యుత్ అందించడంతో ఉత్సవ కమిటీలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయన్నారు. భవిష్యత్‌లో పర్యావరణ హితంగా గణేశ్ నవరాత్రులు నిర్వహించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఆర్ఎస్ఎస్ విజయవాడ విభాగ్ ప్రచారక్ నవీన్, ఏలూరు జిల్లాలోని వినాయక ఉత్సవ కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నారా శేష

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం



బుట్టాయగూడెం, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): బుట్టాయగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో జువాలజీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న గుర్రం గంగాధరరావును డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు సన్మానించారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జనసేన నాయకులు కరాటం సాయిబాబా గంగాధరావుతో పాటు కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించారు.



● ఏలూరు రూరల్ మండలం మానూరు మండల ప్రజా పరిషత్ ప్రధానోపాధ్యాయులు తేరా ప్రసాద్‌ను ఎమ్మెల్యే చింతమనేని అభినందించారు.

లంకా సత్యనారాయణకు అభినందనలు

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): అనంతరంపురం సూపర్ సిక్స్, సూపర్ హిట్ బహిరంగ సభ ప్రాంగణం వద్ద కమ్మకార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికైన, టీడీపీ మండలాధ్యక్షుడు లంకా సత్యనారాయణకు పలువురు అభినందనలు తెలిపారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు,ఏఎంసీ చైర్మన్ వై.బ్రహ్మరాజు, ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పి.శ్రీనివాసరావులు అభినందనలు తెలిపారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

కొయ్యలగూడెం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు కృషి చేయాలని ఎంపీపీ గంజిమాల రామారావు కోరారు. ఈ మేరకు బుధవారం ఎంపీడీవో సమావేశ హాల్లో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. కొయ్యలగూడెంలో ఉన్న బీసీ వసతి గృహాలు తరలించకుండా చర్యలు తీసుకోవాలని సభ్యులు సభాదృష్టికి తీసుకెళ్లారు. గ్రామాల్లోని సమస్యలను పలువురు లేవనెత్తారు. గ్రామాల్లో మండల పరిషత్ నిధుల నుంచి రోడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

కడిమికుంటలో ఇంటిపై పడిన పిడుగు

పెదపాడు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): కడిమికుంట గ్రామంలో బుధవారం ఆకస్మాత్తుగా ఈదురు గాలులతో వర్షంతో పాటు రెండు చోట్ల పిడుగులు పడ్డాయి. కడిమికుంట ప్రాథమిక పాఠశాలను ఆనుకుని నిర్మాణంలో ఉన్న కలపర్తి లూర్థిమాత ఇంటి శ్లాబుపైన ఏర్పాటు చేసిన పిల్లర్‌ను తాకడంతో సిమెంట్ పిల్లర్ స్వల్పంగా దెబ్బతింది.

ఎన్‌సీసీ విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

భీమడోలు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): శ్రీవేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న 22 మంది ఎన్‌సీసీ విద్యార్థులు బి, సి సర్టిఫికెట్లను బుధవారం కళాశాలలో అందజేశారు. ఈ సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఉంటుందని ప్రిన్సిపాల్ బి.రవి కుమార్ తెలిపారు. సత్యనారాయణ, కెప్టెన్ శివశంకర్ పాల్గొన్నారు.

జంగిల్ బెల్స్ పాఠశాలకు ఉత్తమ అవార్డు

ఏలూరు రూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): శనివారపుపేట శ్రీరామ్‌నగర్‌లోని జంగిల్ బెల్స్ పాఠశాలకు ప్రతిష్ఠాత్మక జాతీయ, ఇండియన్ స్కూల్ అవార్డు లభించింది. ఈ మేరకు ఆ పాఠశాల ప్రిన్సిపల్ కడియాల విజయలక్ష్మి చౌదరి మాట్లాడుతూ రేబో ఛాంప్స్ సంస్థ, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్‌లో నిర్వహించిన 'ఇండియన్ స్కూల్ అవార్డు, 2025'లో జంగిల్స్ బెల్స్ పాఠశాలకు బెస్ట్ హాలిస్టిక్ స్కూల్ అవార్డు లభించింది. హైదరాబాద్‌లో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో పాఠశాల సంచాలకులు విస్సాప్రగడ సురేశ్, ప్రిన్సిపల్ కడియాల విజయలక్ష్మి, దేబో చాప్ సీఈవో అక్షయ్ అహూజా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

వృద్ధులను ఇబ్బందులకు గురిచేస్తే సహించం

ఏలూరు టూ టౌన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి):వయోవృద్ధులను ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. కలెక్టరేట్‌లో వృద్ధుల చట్టాలపై జరిగిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు.అక్టోబరు 1న వృద్ధుల దినోత్సవం జరిపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ నెల 21 నుంచి 30వ తేదీ వరకు వివిధ పోటీలు, వైద్య శిబిరాలు, నిర్వహించాలన్నారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆక్వా చెరువుల్ని యాప్‌లో నమోదు చేయండి

ఏలూరు టూ టౌన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఆక్వాసాగు చెరువుల వివరాలను విలేజ్ ఆక్వా కల్చర్ యాప్‌లో నమోదు చేయాలని కలెక్టర్ మత్స్యశాఖాధికారులను ఆదేశించారు. మత్స్యశాఖాధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి ఆక్వా సాగు వివరాలను ఈ నెల 15 నాటికి యాప్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో 26 వేల 542 ఆక్వా చెరువులుండగా కేవలం 5 వేల చెరువులు మాత్రమే యాప్‌లో నమోదు చేశారన్నారు. మిగిలిన చెరువులను ఆన్‌లైన్ చెయ్యకపోతే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. చెరువుల విస్తీర్ణం, యాజమాని పేరు, సాగు వివరాలు, ఎరువులు వంటి విషయాలన్నీ ఆ యాప్



గోతులతో ఉన్న రోడ్డు

అధ్వానంగా రహదారులు

కుక్కునూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలుచోట్ల గ్రామీణ రహదారులు గుంతలమయంగా మారడంతో ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భువనగిరి నుంచి గుంపెనపల్లి గ్రామానికి వెళ్లే రహదారి గోతులమయంగా మారింది. కిలో మీటరు మేరా రహదారికి గుంతలు పడింది.వర్షం వస్తేచాలు ఆ గోతుల్లో వర్షపు నీరు నిలిచి రాకపోకలు సాగించలేని పరిస్థితి ఏర్పడుతోంది. సీతారామ నగరం వెళ్లే రహదారి కూడా అధ్వానంగా తయారైంది. ఇప్పటికైన అధికారులు స్పందించి అంతర్గత రహదారులు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

15 నుంచి యూటీఎఫ్ రణభేరి

చింతలపూడి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి) : ఈనెల 15 నుంచి 19వ తేదీ వరకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంతటా రణభేరి కార్యక్రమం నిర్వహిస్తామని, తమ డిమాండ్లు నెరవేరని పక్షంలో ఈనెల 25న విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రవికుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఉపాధ్యాయ సంఘ యూటీఎఫ్ నాయకులు పూరేటి శ్రీనివాసరావు,దామోదర్, ప్రేమ్‌కుమార్, లక్ష్మణరావు, కె.బుచ్చిబాబు, శేఖర్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

చింతలపూడి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): నగర పంచాయతీలోని పాత చింతలపూడిలో ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ చొరవతో తాగునీటి సమస్య పరిష్కారమైంది. టీడీపీ పట్టణ కార్యదర్శి బి.నాగభూషణం ఆధ్వర్యంలో నెల రోజుల క్రితం గ్రామస్థులు ఎమ్మెల్యేను కలిసి తాగునీటి సమస్యను వివరించారు. ప్రజల విజ్ఞప్తి మేరకు బుధవారం గ్రామంలోని మెరక ప్రాంతంలో బోరు వేయించారు. తాగునీటి సమస్య పరిష్కారమవడంతో గ్రామస్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయాలి

చింతలపూడి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో ఉన్నతమైన ఆలోచనలు వెలికితీయాలని తంటిపూడి ఫౌండేషన్ ఫర్ బహుజన వెల్ఫేర్ సంస్థ కార్యదర్శి వరప్రసాద్ అన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని విద్యార్థులకు '2047లో నా కలల భారతదేశం' అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి విద్యార్థిని బి.హర్షిత, ద్వితీయ బహుమతి దినేశ్ కార్తీక్, తృతీయ బహుమతి వై.లోకేశ్ గెలుచుకున్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అడపా శ్రీను, సభ్యుడు అబ్బయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు మూర్తి పాల్గొన్నారు.

రాధాకృష్ణన్ ఎన్నిక పట్ల హర్షం

ఏలూరు,సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ, బీసీ సమాజానికి దేశ అత్యున్నత పదవుల్లో ప్రాతినిధ్యం రావాలనే ఆకాంక్షలను బీజేపీ నెరవేరుస్తోందని బీజేపీ ఓబీసీ మోర్చా జోనల్ ఇన్‌చార్జి లక్ష్మోజు అనిల్ ఆచార్య పేర్కొ న్నారు. రాధాకృష్ణన్ ఉప రాష్ట్రపతిగా ఎన్నికవడం బలహీనవర్గాల విజయమన్నారు. సామాజిక న్యాయం పట్ల బీజేపీ అంకిత భావం మరోసారి రుజువు చేసిందన్నారు.

నేడు 198 టన్నుల ఇసుక వేలం

కుక్కునూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): కుక్కునూరు పోలీస్‌స్టేషన్ ఇసుక అక్రమ రవాణా జరుగుతూ పట్టుబడిన 198 టన్నుల ఇసుకను వేలం వేస్తున్నట్టు కుక్కునూరు ఎస్.ఐ. రాజారెడ్డి తెలిపారు. కుక్కునూరు తహసీల్దార్ రమేశ్ బాబు సమక్షంలో కుక్కునూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం వేలం పాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు పాల్గొనవచ్చని ఎస్.ఐ. తెలిపారు.

ఘనంగా అన్నప్రసాద వితరణ

ఏలూరుకార్పొరేషన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): సత్రంపాడులోని లక్ష్మీగణపతి స్వామి ఆలయం వద్ద చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిసిన నేపథ్యంలో బుధవారం ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సతీమణి మీనాకుమారి ప్రారంభించారు. ఆలయ అర్చకులు రెండుచింతల రామవేంద్ర శర్మ భక్తులతో వారి గోత్రనామాలతో అర్చనలు జరిపారు. ఆలయ ఈవో సి.హెచ్.చిననాగేశ్వరరావు, సిబ్బంది భక్తులకు తగిన ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



పోలవరంలో భారీ వర్షం

పోలవరం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. కురిసిన వర్షానికి పోలవరం మండలంలో గూటాల నుండి పోలవరం వరకూ ఏటిగట్టుకి దిగువన ఉన్న నివాసాల్లోకి వర్షపు నీరు చేరింది.

ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు అవగాహన సదస్సు

నూజివీడు, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎటువంటి సమస్యనైనా అధిగమించగలగాలని వైద్య ఆరోగ్యశాఖ నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ జేడీ జె.నరసింగరాజు అన్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో వరల్డ్ సూసైడ్ ప్రివెన్షన్ డే సందర్భంగా పీయూసీ విద్యార్థులకు అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రస్తుత పోటీప్రపంచంలో మానసిక ఒత్తిడిలు పెరుగుతున్నాయని, కుంగుబాటును అధిగమిస్తే ఉన్నతులుగా నిలుస్తారన్నారు. సైకియాట్రిస్టులు డాక్టర్ కోమలి, శ్రీనివాసులు అవగాహన కల్పించారు.

డీఎల్‌డీవో కార్యాలయానికి స్థల పరిశీలన

నూజివీడు, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి):డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి కార్యాలయం నిర్మాణానికి ప్రభుత్వ భూములను సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న బుధవారం పరిశీలించారు. నూజివీడు ఎంపీడీవో కార్యాలయంతో పాటు హనుమాన్ జంక్షన్ రోడ్డులో గల జడ్పీ బంగ్లా తదితర ప్రాంతాలను ఆమె పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోను, హనుమాన్ జంక్షన్ రోడ్డులో గల జడ్పీ బంగ్లా ఆవరణలో భూమి ఖాళీగా ఉందని, ఇందుకు సంబంధించి నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆమె తెలిపారు.

ఒత్తిడే కారణం..

- నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులు
- ఇప్పటి వరకు 11 మంది విద్యార్థులు బలవన్మరణం
- మూడేళ్లుగా ప్రశాంతం..
- ప్రొఫెసర్‌పై కత్తితో దాడి నేపథ్యంలో మళ్లీ కలకలం
- డిప్రెషన్‌కు గురికావడం వల్లే దాడి?


నూజివీడులోని ట్రిపుల్ ఐటీ ప్రవేశ ద్వారం

రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ పరిధిలో గల ట్రిపుల్ ఐటీల్లో విద్యార్థులు డిప్రెషన్‌కు గురై ఆత్మహత్యలు నుంచి హత్యాయత్నానికి ప్రయత్నించే వరకు వెళుతున్న పరిస్థితులపై తీవ్ర చర్చకు దారి తీస్తోంది. నూజివీడు ట్రిపుల్ ఐటీలో సోమవారం ప్రొఫెసర్ గోపాలరాజుపై ఎంటెక్ విద్యార్థి వినయ్‌పురుషోత్తమ్ కత్తితో దాడిచేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చకు కారణమైంది.

(నూజివీడు టౌన్ - ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008లో ఇంటిగ్రేటెడ్ ఇంజినీరింగ్ విద్యను అందించే ఉద్దేశంతో నూజివీడు, శ్రీకాకుళం, ఆర్కే వ్యాలీ, ఒంగోలులో ట్రిపుల్ ఐటీలను ఏర్పాటు చేశారు. ఇందులో ఇంటిగ్రేటెడ్ ఇంజినీరింగ్‌తో పాటు ఎంటెక్ విద్యను సైతం అందిస్తున్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇంటిగ్రేటెడ్ ఇంజినీరింగ్‌ను 6,600 మంది విద్యార్థులు చదువుతుండగా శ్రీకాకుళం, ఒంగోలు క్యాంపస్‌లకు చెందిన మరో 2,200 మంది విద్యార్థులు ఇక్కడే ఆవాసం పొందుతూ విద్యనభ్యసిస్తున్నారు. అదనంగా మరో 28 మంది విద్యార్థులు గెస్ట్ ఫ్యాకల్టీగా చేస్తూ ఎంటెక్ చదువుతున్నారు.

ఒత్తిడికి గురవుతున్నారిలా...

ట్రిపుల్ ఐటీల్లో ఇంటిగ్రేటెడ్ ఇంజినీరింగ్ విద్యకు 10వ తరగతి నుంచి నేరుగా ప్రవేశాలు కల్పిస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఆర్జీయూకేటీ విద్యావిధానానికి అలవాటు పడే క్రమంలో ఒత్తిడికి గురై పలు సందర్భాల్లో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ఇప్పటి వరకు 11 మంది ఆత్మహత్యలకు పాల్పడగా, మరొకరు ఆత్మహత్యా యత్నం చేసి కొద్దిలో

ఆత్మహత్యల నుంచి హత్యాయత్నం వరకు..

బయటపడ్డారు. తాజాగా ఎంటెక్‌లో డిప్రెషన్‌కు గురైన విద్యార్థి ఏకంగా తనకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతుడిగా తీర్చిదిద్దే గురువుపైనే హత్యాయత్నానికి ప్రయత్నించటం మాత్రం ఇదే ప్రథమం.

పరిశీలన ఏదీ..?

విద్యార్థులు డిప్రెషన్‌కు గురవుతున్న సందర్భాల్లో తోటి విద్యార్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని వారికి ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఏర్పాటు చేస్తామని, గతంలో సంఘటనలు జరిగినప్పుడల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వ అధికారులు పేర్కొన్నారు. అయితే ఒకటి, రెండు కౌన్సెలింగ్ తరగతులు నిర్వహించి చేతులు దులుపుకున్నారే తప్ప విద్యార్థుల స్థితిగతులపై పూర్తి పరిశీలనను చేయలేదని ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు సంబంధించి విద్యార్థులతో ప్రత్యేక మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలనే అంశాన్ని తాజా సంఘటన బహిర్గతం చేస్తోంది.

●ఎంటెక్ విద్యార్థి వసతిగృహానికే పరిమితం కావడం, అందునా గెస్ట్‌ఫ్యాకల్టీగా ఉన్న వ్యక్తే హాజరుకాకపోవడం, ఎవరితోనూ కలవకపోవడం వంటి అంశాలు ముందుగా గుర్తించి అతనికి కౌన్సెలింగ్ నిర్వహించి ఉంటే ప్రొఫెసర్‌పై దాడి జరిగేది కాదు. మెరిట్ ఉన్న నిరు పేద విద్యార్థి నేడు ముద్దాయిగా మారేవాడు కాదు. తోటి విద్యార్థులు అడ్డుకోవడంతో ప్రొఫెసర్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. లేకుంటే..

నలుగురి స్థానంలో ఒక్కరే...?

నూజివీడు ట్రిపుల్ ఐటీలో మొత్తం విద్యార్థులకు సంఖ్యను ప్రామాణికంగా తీసుకుంటే మొత్తం నలుగురు సైకాలజీ కౌన్సిలర్లు ఉండాలని సమాచారం. అయితే ఒక్కరు మాత్రమే ఉండటంతో విద్యార్థులకు కౌన్సెలింగ్ ప్రక్రియ అంతగా సాగటం లేదు. మూడు సైకాలజీ కౌన్సిలర్ పోస్టులు భర్తీ పై గవర్నింగ్ కౌన్సిల్ మీనమేషాలు లెక్కించడంతోనే ప్రస్తుత పరిస్థితి నెలకొంది. ఇటు డిప్రెషన్‌కు గురవుతున్న విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియ పడకేస్తోందనే ఆరోపణలు ఉన్నాయి.

ఇప్పటి వరకు 11 బలవన్మరణాలు...

నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో 2008 నుంచి ఇప్పటివరకు దాదాపు 11 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. 2014లో ముగ్గురు విద్యార్థులు జి.నవీన్‌కుమార్, వై.శ్రీకాంత్ ప్రసన్నకుమార్‌లు ఆత్మహత్యలు చేసుకోగా, రాత్రిపూట క్యాంపస్‌కు వచ్చిన పి.స్వాతి అనే విద్యార్థినిని నిర్ణీత సమయంలోపు క్యాంపస్‌కు రాలేదని, సెక్యూరిటీ తిప్పి పంపడంతో తిరిగి ఇంటికి వెళ్ళే క్రమంలో ప్రమాదంలో మృతి చెందింది.

- 2017లో మరో ముగ్గురు వీణ, రమాదేవి, గోపీచంద్ అనే విద్యార్థులు క్యాంపస్‌లోనే బలవన్మరణం పొందారు.
- 2019లో భాగ్యలక్ష్మి అనే విద్యార్థిని 2021లో పరమేష్, గౌరీశ్వరీ అనేవారు క్యాంపస్‌లోని వసతిగృహంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు.
- 2022లో ముగ్గురు ఆత్మహత్యా యత్నం చేశారు. రామునాయుడు, మణికంఠ అనే విద్యార్థులు మృతిచెందగా, హారిక అనే విద్యార్థిని సకాలంలో గుర్తించడంతో ప్రాణాలతో బయటపడింది.
- మూడేళ్ల నుంచి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకపోవడంతో ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ప్రశాంత వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఎంటెక్ విద్యార్థి డిప్రెషన్‌కు లోనై ఏకంగా తనకు చదువుచెప్పే ప్రొఫెసర్‌పైనే కత్తితో దాడిచేయటం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

అధికారులు రానప్పుడు సమావేశాలెందుకు

మండల పరిషత్ సమావేశం నుంచి సభ్యుల వాకౌట్


అధికారులు తీరుపై మండిపడుతున్న ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ్ దుర్గాప్రసాద్

మండవల్లి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండవల్లిలో బుధవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారులు లేకపోవడంతో ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి సూచీ వర్క్‌షాప్‌లో భాగంగా అధికారులు సమీక్ష జరపాల్సి ఉంది. ముందే ఇన్‌చార్జి ఎంపీడీవో అధికారులందరికీ సమాచారం అందించినప్పటికీ బుధవారం మాత్రం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు మాత్రమే హాజరుకావడం రెవెన్యూ, రోడ్లు, భవనాలు, నీటి పారుదల, డ్రెయినేజీ తదితర అధికారులు పాల్గొనకపోవడంతో సర్పంచ్‌లు వాకౌట్ చేశారు. అధికారులు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు లేకుండా గ్రామ సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని తాము ఎవరికి మొరపెట్టుకోవాలని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ప్రశ్నించారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, ఎంపీడీవో నాగలింగాచారి పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోలీస్ పికెట్



కైకలూరు, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 5వ తేదీ నుంచి అల్లర్లతో అట్టుడికిన కైకలూరులో బుధవారం మరింత ప్రశాంతమైన వాతావరణం నెలకొంది. అయినా 144వ సెక్షన్‌ను పోలీసులు అమలులోనే ఉంచారు. ముందుగా ఏర్పాటు చేసిన పికెట్లను యథావిధిగా కొనసాగించారు. అయితే రాత్రి సమయాల్లో చిన్నచెరువుగట్టు, కరకట్ట, దానగూడెం ప్రాంతాలకు వెళ్లే ప్రజలను పూర్తిగా తనిఖీలు చేసి పంపిస్తున్నారు. అనుమానాస్పదంగా ఉంటే వారి నుంచి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ దానగూడెం ప్రజలకు ఇచ్చిన హామీతో ఎవరి పనుల్లో వారు నిమగ్నమయ్యారు.

కూలిన సైఫన్‌ను పరిశీలించిన అధికారులు

నూజివీడు, సెప్టెంబ రు 10 (ఆంధ్రజ్యోతి): నూజివీడు మండల పరిధిలోని నాగార్జున సాగర్ ఎక్స్‌టెన్షన్ కాలువ సైఫన్‌ను ఎన్ఎస్‌పీ అధికారులు బుధవారం పరిశీలించారు. నూజివీడు మండలం రావిచర్ల గ్రామంలో ఎన్ఎస్‌పీ ఎక్స్‌టెన్షన్ కాలువ గతంలో కూలిపోవడంతో మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు అందడంలేదు. ఈ నేపథ్యంలో రామన్న గూడెం టీడీపీ నాయకులు పామర్తి నాగేంద్రరావు సమస్యను మంత్రి దృష్టికి తీసుకువెళ్ళగా పరిష్కరించాలని ఎన్ఎస్‌పీ అధికారులను ఆయన ఆదేశించారు. దీంతో ఎన్ఎస్‌పీ ఈఈ సి.రామదాసు, డీఈ సీతారావమ్మ, ఏఈ వై.నవీన్‌బాబు, మంత్రి సారథి పీఏ రమేష్ రావిచర్లలో కూలిన సైఫన్ ప్రాంతాన్ని పరిశీలించారు. సైఫన్ పునఃనిర్మాణానికి సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు ఈఈ రామదాసు తెలిపారు.



ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి : ఎమ్మెల్యే కామినేని

కైకలూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పనిచేస్తే నేటి పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. బుధవారం కైకలూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన 15 మందిని సత్కరించారు. ఎంపీపీ అడవి కృష్ణ, ఎంపీడీవో వై. రామకృష్ణ, ఎంఈఓ డి.రామారావు, వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ, టీడీపీ కో-కన్వీనర్ బి.విజయలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షులు పెన్మెత్స త్రినాథరాజు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు కెకె బాబు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు కొండ్రెడ్డి వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మట్టి రోడ్లు లేకుండా చేయడమే లక్ష్యం..

నియోజకవర్గంలో అంతర్గత రహదారులన్నీ సీసీ రోడ్లుగా నిర్మించడమే లక్ష్యమని ఎమ్మెల్యే బుధవారం పల్లెవాడలో నరేగా నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఒక్క మట్టిరోడ్డు లేకుండా చేయడమే కూటమి లక్ష్యమన్నారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు, సర్పంచ్ దుట్టా మణి, కూటమి నేతలు సాయిన నరేంద్ర, నాగమల్లేశ్వరరావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో నేడు కామినేని పర్యటన

ముదినేపల్లి: ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ గురువారం ముదినేపల్లి మండలంలో పర్యటించనున్నారు. ఉదయం 9.30 గంటలకు మండలంలోని ప్రొద్దువాకలో, 10 గంటలకు దేవపూడిలో, 11 గంటలకు వణుదుర్రులో ఉపాధి నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

అభివృద్ధి పనులపై నివేదికలు సిద్ధం చేయండి

ముసునూరు, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పంచాయతీల పురోగతికి చేపట్టబోయే అభివృద్ధి పనులపై ముందస్తు నివేదికలను తయారు చేయాలని ఎంపీడీవో బీపీ సత్యనారాయణ అన్నారు. బుధవారం ముసునూరు మండల కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక 1.0 వెర్షన్ నుంచి 2.0 పరివర్తన వ్యాప్తిపై సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, కార్యదర్శులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 2025-26లో పంచాయతీల్లో వివిధ శాఖల ద్వారా చేపట్టబోయే పనులపై ప్రభుత్వం నిర్దేశించిన 9 అంశాలపై సమగ్రంగా మండల స్థాయి అధికారులు నివేదికలు తయారు చేసి లాగిన్‌లో అప్‌లోడ్ చేయాలని, ఈ నివేదికల ఆధారంగా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఎంఈవో సుబ్బారావు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువాలు, ఫ్యాన్ల వితరణ



కలిదిండి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తాడినాడ జడ్పీ హైస్కూలుకు దాత కొత్తపల్లి బంగార్రాజు రూ.30 వేల విలువ గల రెండు బీరువాలు, ఫ్యాన్లు బుధవారం బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు జీవీ రమణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావటం అభినందనీయ మన్నారు. సర్పంచ్ తాడి శ్రీనివాసరావు, పెన్మెత్స రామరాజు, విద్యా కమిటీ చైర్మన్ కాపవరపు సింహాద్రి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	135, 144, 155
చికెన్ విత్ స్కిన్	256
చికెన్ స్కిన్‌లెస్	266



నెక్ కోడి గుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.475

పెయ్యేరు పంచాయతీపై విచారణ ప్రారంభం


రికార్డులు పరిశీలిస్తున్న డీఎల్‌పీవో అమ్మాజీ

ముదినేపల్లి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండలం పెయ్యేరు పంచాయతీపై వచ్చిన అభియోగాలపై బుధవారం విచారణ ప్రారంభమైంది. 2013-14 నుంచి 2023-24 వరకు పంచాయతీకి సంబంధించిన ఆదాయ, వ్యయాల్లో అక్రమాలు జరిగాయని, లక్షలాది రూపాయల నిధులు దుర్వినియోగం జరిగిందని రెండేళ్లుగా పలువురు గ్రామస్థులు చేస్తున్న ఫిర్యాదులపై అధికారులు విచారణ నిర్వహించటం ఇది నాల్గోసారి. ఇప్పటి వరకు జరిగిన విచారణల వల్ల ఎటువంటి ప్రయోజనం కనిపించటం లేదని, తిరిగి సమగ్ర విచారణ జరపాలని ఆ గ్రామానికి చెందిన దూబా చంద్రకాంత్ కలెక్టర్‌కు ఇటీవల ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ వెట్రిసెల్వి ఆరోపణలపై తాజాగా విచారణ జరిపి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించటంతో జిల్లా పంచాయతీ అధికారి కొడాలి అనూరాధ ఉత్తర్వుల మేరకు ఏలూరు డీఎల్‌పీవో అమ్మాజీ బుధవారం ఆ పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. అభియోగాలకు సంబంధించి సంవత్సరాల వారీగా ఆదాయ, వ్యయాలకు సంబంధించిన రికార్డులను డీఎల్‌పీవో కార్యాలయ సిబ్బంది, అధికారులు పరిశీలిస్తున్నారు. ఫిర్యాదిదారులు చంద్రకాంత్, రెడ్డి వెంకటేశ్వరరావు, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు అల్లా భక్షు, పుట్టి శివ భాస్కరరావు, ఆలపాటి రవి కిరణ్, ఈడే వెంకటేశ్వరరావు, పలువురు గ్రామస్థులు పంచాయతీలో గత పదేళ్లగా సుమారు రూ.70 లక్షలకు పైగా దుర్వినియోగం జరిగిందని, ఇంటి పన్నుల వసూళ్ల సొమ్ము పంచాయతీకి జమ కాలేదని, లీజు సొమ్ములకు లెక్కలు లేవని, పరికరాల కొనుగోళ్లలో పంచాయతీ కార్యదర్శి అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. పంచాయతీలో రూ.37 లక్షల నిధులు దుర్వినియోగం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి నిర్ధారించినా ఇంత వరకు ఈ సొమ్ము రికవరీకి చర్యలు తీసుకోలేదని ముదినేపల్లి డీసీ వైస్ చైర్మన్ హనుమార పేర్నీడు విచారణాధికారికి తెలిపారు. అనంతరం సర్పంచ్ అల్లు సుశీల అప్పటి కార్యదర్శి శ్యామ్ సుందర్‌ను డీఎల్‌పీవో అమ్మాజీ విచారించారు. ఈ అవకతవకలు తనకేమీ తెలియదని సర్పంచ్ స్పష్టం చేశారు. ఎంపీటీసీ కోటి ప్రవీణ్ కూడా విచారణలో పాల్గొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి డిపివోకు నివేదిక అందజేస్తామని డీఎల్‌పీవో తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో అశోక్, ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నాకేమీ తెలీదు : సర్పంచ్

పెయ్యేరు పంచాయతీలో ఆదాయం, నిధుల వినియోగానికి సంబంధించి వ్యవహారాలు తనకేమీ తెలియదని సర్పంచ్ అల్లు సుశీల తెలిపారు. విచారణకు హాజరైన ఆమె మీడియాతో మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి తెచ్చిన పేపర్లు, పుస్తకాలు, చెక్కులపై సంతకాలు చేయించుకుని వెళ్లేవారని, తాను పెద్దగా చదువుకోకపోవటం వల్ల నిధులు ఎందుకు వినియోగిస్తున్నారో కూడా తనకు చెప్పే వారు కాదని, కార్యదర్శిని నమ్మి తాను సంతకాలు చేశానని సర్పంచ్ చెబుతూ చివరికి తాను రూ.5.50 లక్షల సొమ్ము దుర్వినియోగానికి పాల్పడినట్లు అధికారులు నోటీసు పంపారని, తన చెక్ పవర్‌ను కూడా రద్దు చేశారని, తన చెక్ పవర్‌ను రద్దు చేసి తనను అప్రతిష్టపాలు చేసిన అధికారులు రూ.32 లక్షల నిధుల దుర్వినియోగానికి పాల్పడిన పంచాయతీ కార్యదర్శిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవటం ఏమిటని, తనను అధికారులు మోసం చేశారని ఆరోపించారు.

సేంద్రియ ఎరువులతో అధిక లాభాలు

కలిదిండి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వరి సాగులో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించాలంటే సేంద్రియ ఎరువులు వాడాలని మండల వ్యవసాయాధికారి విద్యాసాగర్ అన్నారు. బుధవారం పడమటిపాలెం, ఎస్.ఆర్పీ అగ్రహారం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా వర్మీ కంపోస్టు, పచ్చిరొట్ట, నానో యూరియా వాడాలన్నారు. గ్రామ వ్యవసాయాధికారి ధర్మతేజ, వెటర్నరీ అసిస్టెంట్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

కౌలు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి : సీపీఐ

నూజివీడు టౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కౌలు గుర్తింపు కార్డులు తక్షణం ఇవ్వాలని సీపీఐ నాయకులు సబ్ కలెక్టర్ వినూత్నకు వినతిపత్రాన్ని అందించారు. నూజివీడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ మాట్లాడుతూ కౌలుగుర్తింపు కార్డులకు పంటరుణాలు, ఎరువుల మంజూరు తదితరాలు ముడిపెట్టడంతో రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని, నూతన కౌలుచట్టం తెస్తామని ప్రకటించినా నేటికీ అది కార్యరూపం దాల్చలేదన్నారు. తక్షణం పంట పెట్టుబడి సహాయం కౌలు రైతులకు అందించడంతో పాటు కౌలు గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ నియోజక వర్గ కార్యవర్గ సభ్యులు మడుపల్లి నాగేంద్రరావు, నాయకుడు ఎ. రామారావు తదితరులు పాల్గొన్నారు.

పథకాలు అందేలా చూడండి

నూజివీడు టౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో లబ్ధిదారులకు అందేందుకు క్షేత్రస్థాయిలోని వివిధ శాఖల అధికారులు కృషి చేయాలని నూజివీడు ఎంపీడీవో చెన్నా రాఘవేంద్ర రావు సూచించారు. నూజివీడు ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ, అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్‌లో ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఎవరినీ సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టే పలు అభివృద్ధి పథకాలు, బాధ్యతాయుతంగా చేయాలని సూచించారు. ఎంపీపీ ఆరేపల్లి శిరీష తదితరులు పాల్గొన్నారు.


ఆరుగొలనుపేటలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ప్రతాప్ విమర్శలు హాస్యాస్పదం

చాట్రాయి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు ప్రభుత్వం యూరియా సరఫరా చేయటం లేదని నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అవాస్తవాలు మాట్లాడటం హాస్యాస్పదం అని మండల టీడీపీ అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, తెలుగురైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు మరిడి వెంకటేశ్వరరావు(చిట్టిబాబు) ధ్వజమెత్తారు. బుధవారం ఆరుగొలనుపేటలో వారు విలేకరులతో మాట్లాడుతూ చాట్రాయి మండలంలో 7 పీఏసీఎస్‌ల ద్వారా 930 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు షాపుల ద్వారా 665 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు అందించటం జరిగిందన్నారు. ఇంకా పీఏసీఎస్‌లలో యూరియా రైతులకు అందుబాటులో ఉందన్నారు. మామిడి రైతుల గురించి పట్టించుకోవటం లేదనడం విడ్డూరంగా ఉన్నదని, వైసీపీ అధికారంలో ఉన్న 5 ఏళ్ళు మామిడి పరిశోధనా కేంద్రం గురించి పట్టించుకోలేదని, మంత్రి పార్థసారథి నూజివీడులో మామిడి మార్కెట్ ఏర్పాటు కృషి చేస్తున్నారన్నారు. అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టి ఉనికిని కాపాడుకోవాలనే వైసీపీ ఎత్తుగడలో ఇది భాగమన్నారు. టీడీపీ నాయకులు యర్రా రమేష్, నక్కా రాము, చిమటబోయన పుల్లారావు, పరసా శ్రీను. బ్రహ్మయ్య, చెన్నారావు పాల్గొన్నారు.


భుజబలపట్నం జడ్పీ హైస్కూల్లో భవనాలను పరిశీలిస్తున్న డాక్టర్ పంకజ్‌కుమార్

శిథిల పాఠశాలల భవనాల తొలగింపునకు చర్యలు

కైకలూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భద్రత కోసం శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ పంకజ్‌కుమార్ అన్నారు. బుధవారం కైకలూరు మండలం భుజబలపట్నం జడ్పీ హైస్కూల్లో భవనాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి నివేదికను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల భద్రత కోసం ప్రభుత్వం పెద్దఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు అందించాలని ప్రక్షాళన పనులను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఇప్పటికే ఉంగుటూరు నియోజకవర్గంలో శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి నివేదిక అందించామన్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు ముదునూరి సీతారామరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

కలిదిండి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కలిదిండి సుగుణ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే ఘనంగా జరిగింది. సీనియర్లు జూనియర్లకు స్వాగతం పలుకుతూ ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల చైర్మన్ సుజన్మయి, ప్రిన్సిపల్ టి.వెంకటేశ్వర రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పెదగొన్నూరులో భారీ అన్న సమారాధన

ముదినేపల్లి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): గణేష్ నవరాత్రుల ముగింపు సందర్భంగా పెదగొన్నూరులో బుధవారం భారీ అన్న సమారాధన జరిగింది. ఉత్సవాల నిర్వాహక కమిటీ అధ్యక్షుడు బత్తుల నాని ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కుంభపూజలు నిర్వహించి అన్న సమారాధన జరిపారు. అర్చకుడు లంక వెంకటేశ్వరబాబు పూజలు నిర్వహించారు.


వైసీపీ హయాంలోనే రైతులకు అన్యాయం

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ వ్యాఖ్యలకు టీడీపీ నాయకుల ఖండన


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

నూజివీడు టౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వంలోనే రైతులకు అన్యాయం జరిగిందని, నూజివీడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ విమర్శించారు. నూజివీడు మంత్రి క్యాంప్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రైతు సమస్యలపై ధర్నాలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్, కూటమి ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోందని, నూజివీడు మామిడి రైతులను పట్టించుకోలేదని వ్యాఖ్యానించటం సరికాదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నూజివీడు ప్రాంత రైతులను పట్టించుకోలేదన్నారు. డ్రిప్ వ్యవసాయ యాంత్రీ కరణపై సబ్సిడీలను సైతం వైసీపీ ప్రభుత్వం ఎత్తి వేసిందన్నారు. గత కరోనా సమయంలో నూజివీడు ప్రాంతంలో అరటి రైతులకు కనీస మార్కెట్‌లేక బాధపడుతోంటే నాటి సీఎం సొంత ప్రాంతం నుంచి అరటిపండ్లను రాష్ట్ర వ్యాప్తంగా పంపి మహిళా సంఘాల నుంచి ముక్కుపిండి మరీ డబ్బు వసూలు చేసిన సంఘటనపై నాడు ఎందుకు ప్రశ్నించ లేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొద్దిపాటి యూరియా కొరత ఉన్నా నూజివీడు నియోజకవర్గంలో మాత్రం కొరత లేదన్నారు. 2014 నుంచి 19 వరకు నియోజక వర్గంలో రహదారుల నిర్మాణం ఎంత జరిగింది? 2019 నుంచి 24వరకు ఎంత జరిగిందో అధికారులను అడిగి తెలుసు కోవాలన్నారు. గత ప్రభుత్వం రూ.16 కోట్లు మంజూరు చేసినా వాటిని నియోజక వర్గంలో ఖర్చు పెట్టలేని పరిస్థితి ఏర్పడిందని, తాము నూజివీడు అభివృద్ధి కోసమే పార్టీ మారి, పట్టణానికి రూ.5 కోట్లు నిధులను మంజూరు చేయిం చుకోగలిగామని, మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధిపరిచేలా త్వరలో మంత్రి పార్థసారథి సంబంధిత నిధులను సద్వినియోగ పరుస్తూ శంకుస్థాపన చేయనున్నారని, మున్సిపల్ వైస్ చైర్మన్ సత్యనారాయణ పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు విజయ, సాధనా స్రవంతి, గిరీష్, మాజీ కౌన్సిలర్ కృష్ణకుమారి, దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రం ఆస్పత్రి వైద్యుడి అనుమానాస్పద మృతి


శివ రామకృష్ణ (ఫైల్)

ఏలూరు క్రైం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఏలూరు సమీపంలోని ఆశ్రం ఆసుపత్రిలో పని చేస్తున్న ఒక వైద్యుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం ఇరుకుపాలెం గ్రామానికి చెందిన బత్తుల శివ రామకృష్ణ(38) ఆశ్రం లోని ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగంలో ఆరు నెలలుగా పనిచేస్తున్నారు. ఆయనకు వివాహం కాలేదు. ఆశ్రం ఆసుపత్రి ఆవరణలోని వైద్యుల క్వార్టర్స్‌లోనే ఉంటున్నారు. సోమవారం రాత్రి ఆయన అనారోగ్యంగా ఉన్నట్టు బయట కనిపించా రు. అనంతరం మళ్లీ కనిపించలేదు. ఆయన స్నేహితులు మంగళ వారం రాత్రి ఆయన రూమ్‌కు వెళ్లి చూడగా లోపల గడియ పెట్టి ఉంది.అర్ధరాత్రి సమయంలో పగులగొట్టి చూడగా ఇంజక్షన్ చేసుకున్న సిరంజి, బాటిల్ ఉన్నాయి. సమాచారం మేరకు రూరల్ ఎస్ఐ నాగ బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృత దేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డాక్టర్ శివరామకృష్ణ కరోనా సమయంలో తన గ్రామంలో ఆసుపత్రి పెట్టి ఆర్థికంగా దెబ్బతిన్నారు. ఏ కారణం చేత ఆయన ఇంజక్షన్ చేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారో తెలియ రాలేదు. ఆయన తల్లిదండ్రులు వ్యవసాయ కుటుంబం, ఆయన సోదరుడు బరోడా బ్యాంక్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. పోలీసులు ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృత దేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

భూ..ఘోష!

(5వ పేజీ తరువాయి)

అధికారులు ఆ దిశగా దృష్టి సారించలేదు. మొత్తంగా నూజివీడులో దాదాపు 500 ఎకరాల్లో భూములు ఈ విధంగా నిషేధిత భూముల జాబితాలో ఉండటంతో కోట్ల విలువ చేసే ఆస్తులున్నా అవి ఎందుకూ పనికి రాని పరిస్థితి ఏర్పడిందని పట్టణవాసులు వాపోతున్నారు.

కాగితాలపైన క్రయ విక్రయాలు

పట్టణంలో నిషేధిత భూముల జాబితాలోవున్న ప్రైవేటు భూములపై రెవెన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టి సారించకపోవడంతో సదరు భూముల క్రయవిక్రయాలు అన్ని సాదాబైనామా కింద జరుగుతోంది. నూజివీడు పట్టణంలో ప్రభుత్వ మార్కెట్ విలువ గజం నాలుగు వేల నుంచి 19 వరకు ఉండగా బహిరంగ మార్కెట్లో మాత్రం పది వేల నుంచి 60 వేల మధ్య పలుకుతోంది. ఇలా కోట్లాది రూపాయల విలువ గల భూములు నిషేధిత భూముల జాబితాలో రెవెన్యూ అధికారులు తమ తప్పిదాల వల్ల చేర్చడంతో దాదాపు పదేళ్లగా వందల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. దీనిపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించి ఈ సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.